16 పేజీలు సంపుటి 6 సంచిక 5 అనన్య ప్రచారంగల సినీ పక్షపత్రిక 15-8-77 1 రూపాయి

కాగడా

సైదాపేట కోర్టులో సినీతారలు: కేసు

అగ్రనటులు చేస్తున్న మోసాప వీకు

ఆశలకు లొంగిపోయిన ఆడుతార

సౌష్టవాల కిటుకులు: సులోచన పా



అవయవాల్ని పొందిగ్గా దాచిపెట్టడానికి ఉపయోగ పడుతుంది పైట. దాన్నే కాస్త విగలాగితే అవయవాల్ని దాచినట్టూ వుంటుంది సైజుల్ని స్పష్టంగా బైట పెట్టినట్టూ వుంటుంది. ఒళ్ళున్న పిల్లలకు చీరకట్టులోని రంజైనకిటుకు లెన్నో. నూరిపోస్తోందిక్కడ ఫటాఫట్ జయలక్ష్మి. ఒంపు సొంపుల వైభవాలు ముఖ్యం ముఖం కంటె అన్నది ఒప్పుకోక తప్పదుమనం యిక్కడ!

జయలలిత మీద నేరారోపణలు

జల్లిపల్లి కృష్ణారావు—గుంటూరు

"జిళ్ళపాకం" మళ్ళీ ఎక్కడా తగలడం లేదా? పల్చబడిందా?

మద్రాసు మరీ మండువేసవి కాలంలా మండిపోతోంది. వేడి జాస్తీ అయినప్పుడు పాకంకాస్త పల్చబడ్డం సహజం. ఇదేంకాలమో తెలియడం లేదు, రాను రాను ఎదురుపార్టీ నుంచి అది కూడా రాలడంలేదు!

మీరాతలు చూస్తుంటే మీది చిన్నపిల్లల మనస్తత్వం అనిపిస్తుంది. ఏమంటారు?

మనస్సులో ఏదిపుడితే అది కసుక్కున పైకి కక్కిపారెయ్యలేని వాళ్ళెప్పుడూ కుళ్ళుముదిరిన వృద్ధులతో సమానం. మనం కలకాలం కుర్రపిల్లల్లాగే వుందాం!

లవ్ యీజ్ బ్లైన్డ్! మరిలంగాయీజ్ ....?

యూనివర్స్!

మీ నల్లపిల్లలాగే నాకూ తగిలింది యీ మధ్య ఓచక్కటి పళ్ళెత్తు నల్లపిల్ల. కాని ముందులూ వెనకలూలేవు. ఏంచేసుకోమంటారు?

కళ అన్నది ఆపళ్ళెత్తు పెదవుల్లోనూ కల కల్లాడే కళ్ళల్లోనే వుంటుంది కొందరికి. మరెక్కడా వెతుక్కోకుండా అక్కడే సుఖపడండి హాయిగా!

మీ అభిమాన రచయిత్రి ఎవరు?

సుకన్య (దేవి). కాస్త వెడల్పుల్ని పెంచుకున్నా రంభలా వుంటుంది. కొంతమంది రచయిత్రుల్ని చూస్తే వీళ్ళేనా అంతంత పుస్తకాలురాసింది అనిపిస్తారు!

మీ హాబీలు ఏమిటి?

చదవడం రాయడం నవ్వడం నవ్వించడం సుఖపడ్డం సుఖపెట్టడం బాధపడ్డం బాధపెట్టడం!

మందలపు రోశయ్య—బండ్లవారిపాలెం

హీరోగా రామారావుని దింపుల్‌గా జముననో జయంతినో వేసి బాబీ తెలుగులో తీస్తే ఎలా వుంటుంది?

భేషుగ్గా వుంటుంది—మననిర్మాతలు (తెలుగు) చెయ్యలేనిదేదీ లేదు! పార్వతిగా ఛాయాదేవినీ వెయ్యగలరు మురగా రోజారమణినీ చూపగలరు!

కృష్ణ తనదేవదాసును మళ్ళీ రిలీజ్ చేశాడు. ఈసారి నాగేశ్వరరావు పూరుకున్నాడు. కారణం?

మరో పదిలక్షలు ఎక్కడతెస్తాడు యింకోదెబ్బ కొట్టడానికి!

చాణుక్య చంద్రగుప్తలో అలెగ్జాండరుగా బాజీకన్న కృష్ణను వేస్తే ఎలావుండేది?

బాగుండేది కాదు — బరువుతూగద్దూ చంద్రగుప్తుడి ముందు!!

...ల పెళ్ళిళ్ళలో పెయిల్యూర్స్ ఎక్కువ. ...దుకంటారు?

పెళ్ళికి ముందు పెర్‌ఫెక్ట్ సెంటు



బ్లౌజులో పొంగుతున్న నిగనిగలుచూస్తే అప్పటికి చెక్కుచెదర్లేదన్నది తెలుస్తుంది. అర్హత లెన్నివున్నా ఆడవన్నది అప్పుడప్పుడు కొద్దోగొప్పో గడ్డితింటూనేవుంటుం దన్నది స్పష్టంగా నిరూపిస్తోంది విజయలలిత. పనస తొనలు ఒలిచి పళ్ళెంనిండా పోస్తే తినలేని బ్రాహ్మణుడు దిక్కుదిక్కులు చూసినట్టు హరనాథ్ ఎందుకలా వెనక్కి వాలిపోయాడన్నది 'రంగుల పడవ'లో తెలుస్తుంది!

ఎడిటర్స్ మెయిల్

వాసనల్లో కొట్టుకుపోయుంటుంది కత్తీకి చెందిన కంపంతా. ఆతర్వాతనే కదా తెలుస్తుంది ఏదైనా!

ప్రభాకరరెడ్డి వాణిశ్రీల వివాదం మీద మీ అభిప్రాయం?

అనవసరమైన విలువ యిస్తున్నారు ప్రభాకరరెడ్డి. విజయనిర్మలకూ వాణిశ్రీకీ అలనాడు ఏర్పడ్డ విద్వేషాల్లో "వాణిశ్రీ అసోసియేషన్ ఆఫీసుకువచ్చి లిఖిత పూర్వకంగా క్షమాపణ కోరాలి"ని పట్టుపట్టింది జమునే. ఇప్పుడా జమునకోసం నానాతిప్పలూ పడుతోంది తను!

జమున రాజకీయవాదుల్ని మించిపోయింది. కాదంటారా?

రాజకీయవాదులకు వెనకలూ ముందులూ ఎత్తులూ పల్లాలూ యివన్ని ఎక్కణ్ణుంచి ఏడుస్తాయి!

శుక్లా సంజయ్‌లకు ఎటువంటి శిక్ష వేస్తే బాగుంటుందంటారు?

తిరుపతి దేవుడి దేవస్థానం కమిటీలో అర్హతలులేని అడ్డమైన వాళ్ళకీ మెంబర్షిప్పిచ్చి కూర్చున్న ఆంధ్రమంత్రులు తక్కువేమీ తినలేదు! వీళ్ళ నడగండి దమ్ముంటే ముందు సమాధానం!!

ప్రచండ వీరుడులో స్విమ్మింగ్ డ్రెస్‌లో కనిపించిన జయంతికీ, అందమె ఆనంగంలో స్విమ్మింగ్ డ్రెస్‌లో కనుపించిన దీపకీ తేడా ఏం కనిపించింది మీకు?

అహంకారం అందాన్ని చంపేస్తుంది. అనవసరమైన అర్థాంతరపు పెరుగుదల ఆకర్షణను చంపి పారేస్తుంది. ఒంటికి తగ్గట్టూ వెడల్పులకు తగ్గట్టూ కొత్తలు చూసుకుంటూ కరక్టుగా పెంచుకుంది విగ్రహాన్ని జయంతి. తుమ్మల తోపుకన్న యిసుకతిన్నెలు బెటరు!

జమునకీ జయంతికీ తేడా ఏమిటి?

జమున అందాన్ని 'నేనే పతివ్రత' నన్న అహంకారం చంపి కూర్చుంటుంది. పాపం జయంతికి అహం లేదు కమ్మని నిర్మలినమైన ఆకర్షణలే తప్ప!

ఆనాడు అధికారంలో వున్నారు గనుక శుక్లా సంజయ్‌లు తెగ అనుభవించారు అందగత్తెలెందర్నో. ఈనాడు ఎవరూ తేరగా రారుకదా—ఎలా భరించగలుగుతున్నారు యీఎడారి జీవితాన్ని?

ఆనాడెక్కిన అందలమూ వారి గొప్ప కాదు. యీనాడు ఏర్పడ్డ పతనమూ వాళ్ళ తప్పులకు ఫలితంకాదు. ఆపేదాదిన్నరా వాళ్ళకు రాజయోగకాలం. ఇప్పటిది నీచయోగం. వద్దంటే వచ్చి ఉచితంగా మీద పడతారు ఆడవాళ్లు మన జాతకాల్లో అది రాసిపెట్టి వున్నప్పుడు. జేబులో అయిదొందలు వేసుకుని హోటల్లో దిగి గంటలకొద్దీ ఎదురు చూపినా రాదెవత్తీ మన టైమ్ బాగుండకపోతే. కాంతలూ కనకాలూ నళినీ పత్ర తుషార బిందువులు!

రుక్సానా ప్రముఖ తారలకన్న బ్రహ్మాండంగా వుంది. ఎక్కడా బిగి సడల్లేదు. సంజయ్ సెలక్షన్ ఎంతయినా మెచ్చుకోదగ్గది. ఏమంటారు?

ఆటలో అనుభవాలు పెరిగిన కొద్దీ సంజయ్ మాత్రమేకాదు మీరూ నేనూ కూడా సరిగ్గా అలాటి ప్రౌఢకాంతల్నే ఎన్నుకుంటాం. మన ఓపికకు ఆమె ఊపు ఆవయస్సులోనే జతపడుతుంది!

సయ్యద్ అబ్దుల్‌నబి— కరీమ్‌నగర్

నాయనా, శర్మాజీ! నీవయస్సు ఎంతో నాకు తెలియదుగాని నేను నీకన్న చాలా పెద్ద వాడిని. దేశం ఎన్నో సమస్యలతో సతమతమైపోతుండగా యీసెక్సేమిటి? యీ సినిమాలేమిటి? యీసినిమా పత్రికలేమిటి? కుర్రకుంకలు చెడిపోతున్నారు. ఏమంటావు?

ఈదేశం సతమతమైపోతున్న సమస్యలు ఏమహావిప్లవం తర్వాతనో రక్తపాతం తర్వాతనో ఏమహాసమరం తర్వాతనో మాత్రమే చక్కబడతాయి. (బాబోయ్! నేను నక్సలైట్‌ను కాను!) అంతవరకూ సినిమాలూ సెక్సూ మాత్రమే యీజాతికి మిగిలిన ఓదార్పు! కుర్రకుంకలు చెడిపోవడం లేదు. వున్నంతలో సుఖపడుతున్నారు!

నాకు పెళ్ళి చెయ్యడానికి నిశ్చయించారు. ఓపిల్ల పొడుగ్గా లావుగా వుంటుంది. ఇంకో పిల్ల పొట్టిగా సన్నంగా వుంటుంది. ఎవర్ని చేసుకుంటే బాగుంటుందంటారు?

ఎవర్నైనా చేసుకోండి మీరు చెయ్యగలిందేముంటుంది గనుక కాటికి కాళ్లు చాచుకుని కూర్చున్న యీవయస్సులో. నిజానికి మీలాటి వాళ్లు చేసుకుంటేనే ఆ కుర్రపిల్లలకి కాస్త సుఖమెక్కువ!

ఎడిటర్స్ మెయిల్

ఆర్వేటి జగదీష్‌గుప్త—కర్నూలు

ఆడదానికి నగలు అందాన్ని తెస్తాయి. మరి మగవాడికి?

పత్రికలవారి శాపం కాదు: నిర్మాత జాతకం!

కుమారి ప్రభ యీమధ్య పత్రికలవారికొక పార్టీ (టీ) యిచ్చింది మద్రాసులోని హోటల్‌పామ్‌గ్రోవ్‌లో. "నీడలేనిఆడది చిత్రం విడుదలైన వెంటనే యిద్దామనుకున్నాను గాని యింతవరకూ కుదరలేదు. ఇప్పటికి యిలా కలుసుకోగలిగాను" అంది వినమ్రంగా.

తను ఒక వెరైటీపాత్ర నటించిన 'ఇదెక్కడి న్యాయం' పత్రికలవాళ్ళు చూడబోతున్న సందర్భంగా యీపార్టీ ఏర్పాటుచేసింది, ''చిత్రంచూసి ఆశీర్వదించాలి'' అంది సౌజన్యం మరింతగా ముంచుకొస్తుండగా. తెలుగులో ఆరు తమిళంలో నాలుగు, కన్నడంలో ఒకటి మలయాళంలో ఒకటి నటించడానికి (ఏడాదికి) నిశ్చయించుకున్నాను అంది. సభ కలకల్లాడింది కాస్సేపు నవ్వులతో. తనూ విట్‌మీద విట్ విసురుతూ కలకల్లాడింది.

"నీ నీడలేని ఆడది చిత్రంచూశాక యీ చందూర్ గారికి వారంరోజులు నిద్ర పట్టలేదట" అన్నాడు కాగడా శర్మ. "పాపం ఆ వారమంతా మీరు పక్కనే వున్నారనుకుంటా!" అంది ప్రభ!

తన భవిష్యత్తును గురించి వచ్చిన ప్రస్తావనలో "బెంజికారు వస్తే కాదనను, కాని యీ ఎంబాసిడర్ వుంటే చాలు" అంది సంతృప్తిగా.

"ఇప్పుడున్న ఈ ఎంబాసిడర్ ఎక్కడికీపోదు. ఎంబాసిడర్ బెంజిగా మారితే నిజంగా మరింత మంచిదే. సుఖంగా సాగుతుంది జీవితం" అన్నాడు కాగడాశర్మ. ఆయిదు సెకన్లకు అర్థమై చక్కగా నవ్వారు నలుగురూ!

సభ ముగించబడ్డాక పాత్రికేయులు ''ఇదెక్కడి న్యాయం'' ప్రదర్శనకు వెళ్ళారు. పాత్రికేయులకు నిర్మాతలు హాలుమధ్యలో సీట్లు కేటాయించారు ఎప్పటిలా వెనకవరసల్లో కాకుండా. పాత్రికేయులు వాకౌట్‌చేశారు ప్రభ ముఖం బిక్కు బిక్కుమంటుండగా. పాత్రికేయులు ప్రభకు ఓదార్పుచెప్పి వెళ్ళిపోయారు. ఆ తప్పును ఒకళ్ళు మరొకళ్ళనెత్తికి రుద్దేసుకోగా నిర్మాత మర్నాడు ప్రత్యేకంగా మరో షో అరేంజ్ చేశాడు పత్రికలవారికి!

ప్రభ అనన్యంగానటించినా కథ కధనం బాగున్నా చిత్రం మాత్రం బాక్సాఫీసు దగ్గర బోల్తా కొట్టిందని తాజా వార్త, పత్రికల వాళ్లు నిర్మాతల నిర్లక్ష్యానికి బాధపడ్డారే తప్ప యిలా జరగాలని శపించలేదు. అది మాత్రం నిజం!!



ఇది బిగినింగ్ కాదు. ఎండింగ్ అన్నది తేల్తోంది ఆ యిద్దరి తీరూ చూస్తుంటే. అయినా ఆమె యింకా సరిగ్గా కోలుకోలేదు. మత్తులోనే వుంది. కొందరాడవాళ్ళు పురుషుడి తృప్తికోసం యింతటి సంతృప్తిని 'నటించ'గలరు కూడా. అప్పుడే పురుషుడికి తను బ్రహ్మాండంగా మగతనాన్ని చూపించగలనన్న ధీమా, అతడు మరెక్కడికీ పోడన్న నమ్మకం ఆడదానికీ ఏర్పడతాయి. జయప్రద రామారావు సరసన యింత గొప్పగా ఎందుకు నటిస్తోందో 'యమగోల' చిత్రంలో తెలుస్తుంది మనకు! ''ఇది మరో శతదినోత్సవ చిత్రం'' అన్నారు శ్రీ రామారావు!!

అవి తాకట్టు పెట్టగా వచ్చే డబ్బు కొంత ఓపికను సృష్టిస్తుంది తాత్కాలికంగా—అంటే అది అయిపోయేంత వరకూ!

మునుపు జనతా ప్రభుత్వం అంటే అభిమానించేవారు. నేడు అసహ్యించుకుంటున్నారు. కారణం ?

ముసలికంపు తప్పితే యువతకుచెందిన ఘుమాయింపూ జమాయింపూ కాగడా వేసి గాలించినా కనబడ్డం లేదెక్కడా! వీళ్ళు తాగరు తినరు అనుభవించరు—పైగా మన్ని చూస్తే మంట!

బి. విఠల్‌రావు—నిజామాబాద్

మా కులం కాని ఓ పిల్లను ప్రేమించాను నేను. ఇంట్లో వాళ్ళు ఆ పెళ్ళికి ఒప్పుకోవడంలేదు. నాకు 350 రూపాయలు వస్తుంది ఉద్యోగం మీద. పెళ్ళాన్ని పోషించుకోగలను. మీ సలహా ఏమిటి ?

పెళ్ళి చేసుకునేది మీరు. ఆమెతో సుఖపడేది మీరు. మీ డబ్బు మీరు తింటారు. మీ వాళ్ళ ప్రమేయం అనవసరం. తప్పకుండా చేసుకోండి. కాని గుణగణాలూ మనస్తత్వం అలవాట్లూ అన్నీ పరిశీలించండి ముందుగా. తర్వాత కుక్కను తెచ్చి సింహాసనం మీద కూర్చోపెట్టానే అని విచారించకూడదు !! వయస్సులో వున్న ప్రతిపిల్లా అందంగానే వుంటుంది. అవకాశం యిస్తే ఒకత్తినే ఏమిటి అందర్నీ ప్రేమించగలం !! ఆడదన్నది పడుకుందుకే కాదు మనసుకి కూడా మరింత దగ్గరగా వుండాలి !

కందికట్ల ప్రభాకర్—నందిగామ

ఆడది అందంగా పుట్టడం నేరం అంటాను. ఏమంటారు?

అది గడపదాటి బయటకు రాలేని ఆ రోజుల్లో. ఈ రోజుల్లో అందానికి మించిన ఆదాయం మరేదీలేదు. అందంగా వుండి ఆరితేదినదైతే 'అమ్మా' అని పిలిపించుకోగలదు కమ్మగా పడుకున్న మర్నాడే! అందంగా పుట్టకపోవడం పెద్ద అపరాధం యీ రోజుల్లో!

మోహన్‌కుమార్—విజయవాడ

ఎమర్జన్సీ రోజుల్లో రుక్సానా సుల్తానా మీ దగ్గరకువచ్చి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకుంటావా సంజయ్‌తో చెప్పి జైల్లో వేయించమంటావా అని అడిగివుంటే ఏం చెప్పేవారు మీరు?

నీకు అవసరమైతే చేయించుకుంటాను అనేవాణ్ణి! అలాంటి ఒడ్డూ పొడుగూ ఒళ్ళూవున్న పాకాలుపొంగే రసాలూరే పిల్లకోసం ఏంచేసినా తప్పులేదు!

నేటి జయమాలినికీ నాటి జ్యోతిలక్ష్మికీ తేడా ఏమిటి?

మొదళ్ళని మరింత బింకంగా పెంచుకుంది నాటిజ్యోతిలక్ష్మినేడు. కాళ్ళా ములక్కాళ్ళా అన్నట్టు తయారైంది నేటి జయమాలిని నలిగి నలిగి !!

రాజశ్రీ మళ్ళీ హీరోయిన్‌గా వేస్తుందట?

వేసుకుంటే నిజానికి రాజశ్రీనే ''వేసుకోవాలి'' వేస్తున్న వాడెవడైనా. మొదళ్ళూ చివళ్ళూ సరికొత్త రూపు తీసుకుంటున్నాయి సుతిమెత్తగా రాను రాను. చాలామందికంటె మెరుగు! నుతజల పూరితంబులగు నూతులు వేయిటకన్న యీ బావియే బెటర్ వేసుకోగల వాడికి !

జయప్రదమీద పండినట్టుగా ట్రాజడీ జయసుధమీద పండదెందుకని?

ఎత్తుపల్లాల ఒంపుసొంపుల్లో ట్రాజడీ నలిగి నలిగి చస్తుంది అదే ఒక పెద్ద ట్రాజడీగా! ట్రాజడీని డామినేట్ చెయ్యగల సెక్సుకాదు జయప్రదది! పాత్ర పండడానికి ఒళ్ళు అడ్డంగా నిలబడుతుంది కొందర్లో!

కొన్ని పత్రికలలో తారలు కూరలు అంటూ తెగ వచ్చేస్తున్నాయి రచనలూ బొమ్మలూ. ఏచీర ఎప్పుడు కట్టుకుంటారో ఎప్పుడు విప్పుకుంటారో అన్నీ వివరిస్తున్నారు. మీరు కూడా మీమంజుల ఏచీర ఎప్పుడు కట్టుకుంటుందో ఏకూర ఎందుకు వండుకుంటుందో ఫొటో ఫీచర్ వెయ్యకూడదూ ?

మామంజుల చీరలు కట్టదు. కూరలు వండదు. లంగాలు మాత్రమే కడుతుంది. శృంగార పాకాల్ని వేడి వేడిగా వండి వడ్డిస్తుంది ముచ్చటైన మురిపాలుకులికేసువిశాలమైన'కంచం' నిండా. ఏ లంగా కట్టుకుందని నేనెప్పుడూ పరిశీలించలేదు, అవసరంమీద పడ్డప్పుడు బొందులాగేసి పక్కమీద పారెయ్యడం తప్ప. చేతలులేని రాతలెందుకు, నాకొద్దాపాడు న్యూసెన్స్ అంది మీ ప్రశ్న చదివి !

ఇరవై తమిళ సినిమాల్లోనూ ముప్ఫయ్ మలయాళ సినిమాల్లోనూ నటించినా లావెక్కని తారలు రెండే రెండు తెలుగు సినిమాల్లో నటించేప్పటి తెగ లావెక్కిపోతారు. కారణం ?

ఎడిటర్సు మెయిల్

ముప్ఫయ్ మందితో పోయినా నాకడుపుకి యింత ముప్పెప్పుడూ రాలేదు. మీరు ముట్టుకుంటే చాలు మూణ్ణెల్లకో డాక్టరు దగ్గరకు పరుగెత్తవలసి వస్తోంది, మీకూ నాకూ రామ్‌రామ్ అంది ఆమధ్య ఓ నల్లపిల్ల నన్ను. తెలుగు మగాళ్ళతో వచ్చే ప్రమాదమే యిది. వస్తే కడుపైనా వచ్చేస్తుంది. లేదా వీర్యం ఒంటబట్టి ఒళ్ళయినా పెరిగిపోతుంది. అది ఆపిల్లల తప్పే కానే కాదు!

నానాజీ—కాకినాడ

ఇందిరాగాంధీ చేసిన పనులలోమీకు నచ్చినదీ మీరు మెచ్చినదీ ఒకటి చెబుతారూ?

ఎమర్జన్సీ డిక్లేర్ చెయ్యడం ముమ్మాటికీ నాకు నచ్చిన పనే. రాగాపోగా అది విషపుకాయలు కాచింది మన దురదృష్టవశాత్తూ!

జె. పి. ఆర్. చౌదరి—లొల్ల

నేను పైపు పరీక్షకు వెళ్ళాను. ఎగ్జామినేషన్ హాలులో ఒక అమ్మాయి పైపు కొడుతూ నాకేసి ఒక ఓరచూపు విసిరింది. అంతే. నా చేతులు కదల్లేదింక. ఏం చెయ్యమంటారు?

నరికి పారెయ్యండి. ఆచూపు చూసి కూడా అవసరానికి పనికిరాని అవయవాలు అనవసరం! చెయ్యికి ధైర్యం చావలేదే అనుకోండి—కాలేం చేసింది గనుక కిందనుంచి ఒక తొక్కైనా తొక్కకుండా!

బి. ఎల్. ఎన్. శర్మ—సూళ్ళూరుపేట

జనతా ప్రభుత్వం వున్నా పోయినా, తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగినా రాలేకపోయినా ఇందిరాగాంధీ మాత్రం తిరిగి ప్రధాని కావడం కల్ల! ఏమంటారు?

కొట్టవలసినంత వరకే కొట్టాలి గాని దేన్నైనా టూమచ్ కొడితే అటు చిరగనైనా చిరగవచ్చు యిటు విరగనైనా విరగవచ్చు! వీళ్ళు తెగ అరుస్తున్నంతవరకూ ఆమె సైలెంటుగా వున్నంతవరకూ డేంజర్ వీళ్ళకే!

ఇందిరాగాంధీ కొడుకు సంగతి తేలింది. మరి మొరార్జీదేశాయ్ కొడుకు సంగతి?

తేలకపోదు. గొప్పవాళ్ళబిడ్డలు కాళ్ళు జాపుకుని కాళీగా కూర్చోలేరు. అంతా తను ప్రతిభే అనుకుని ఎప్పుడో ఏదో చేసేస్తారు చూసి చూసి కనీసం ఒక యాక్సిడెంటైనా!!

సుదర్శన్—భీమవరం

నేను కాగడా కొనే కిళ్ళీకొట్టులో మిగతా పత్రికల డబ్బంతా బిస్కట్ల సోడాల డబ్బుతో కలిపేసి కాగడాడబ్బు మాత్రం వేరే డబ్బులో వేస్తాడు ఆ కొట్టు ...రు. ఏమిటో ప్రత్యేకత?



టాక్సీ రెడీగా వుంది. పిల్ల పనిగట్టుకుని ఫాక్టరీకి వచ్చివుంటుంది. పైగా యజమాని కూతురై వుండవచ్చు. ఆడపిల్లకు డబ్బెంత 'పొగరు' సమకూరుస్తోందో మగవాడికి బలమైనగుండెలూ దాని మీద పచ్చికలా ఎదిగిన బొచ్చూ అంత అదృష్టాన్ని కూర్చిపెట్టే రోజులివి. కార్మికుణ్ని కలవాడి కూతురు ప్రేమించి వెంటబడితే ఆ చిత్రాన్ని కార్మికలోకం గొప్ప విప్లవంగా భావించి వెంటబడుతుందన్న నమ్మకం తెలుగు నిర్మాతలది.
'బలేఅల్లుడు'లో కార్మికలోకానికి మరో కళ్యాణ ఘట్టమిది. ఆమె పద్మప్రియ. అతడు కృష్ణంరాజు!

ప్రత్యేకతాలేదు మట్టిగడ్డాలేదు. తినెయ్యడానికి! సూళ్ళూరుపేట గణపతి అలాగే చేశాడు. రెండొందలు తినేశాడు!

పి. శంకర్—ఏలూరు

శుక్లా ఒప్పుకుంటే ఆయనతో ఒక చిత్రం తీస్తానన్నారు శ్రీయు. విశ్వేశ్వర్రావు ఒక సభలో ఆయనవుండగా ఆయన అధికారంలో వుండగా. శుక్లా యిప్పుడు కాళీగానే వున్నాడుగదా! తీస్తారంటారా విశ్వేశ్వర్రావుగారు?

అధికారం అందాన్నీ వ్యభిచారం పాతివ్రత్యాన్నీ సంతరించుకుంటాయి. శుక్లాకి యిప్పుడా అందం పోయింది. ఇప్పుడా పళ్ళు మరింత అసహ్యంగా కనిపిస్తున్నాయి పరిశ్రమకు!

ఇందిరాగాంధీ తిరిగి రంగంలోకి దూకుతోంది. ఏం జరుగుతుందంటారు?

ఎంత ముసల్దయినా మేగ్జిమం రెస్టులో వుంటోంది గనుక సృష్టి సహజమైన 'తడి' కాస్త స్టార్టు కావచ్చు. అంతకు మించి ఏదీ జరగదు! నేను గ్యారంటీ!

శర్మగారూ! మొన్న 'మందు' కొట్టాను. ఒకటే కిరసనాయిలు కంపు. మీరేనయం. పర్మిట్లువున్నాయి గనుక అసలు సిసలైన సరుకు దొరుకుతుంది. ఏమంటారు?

అదొక్కటే సుఖం యిక్కడ. తక్కింది తడిమామా నానారకాల రొచ్చూ దొరుకుతోంది మూడుసార్లు సబ్బెట్టి రుద్దుకున్నా కంపు కాస్త కాస్త మిగిలిపోతూ!

తనూ నాగేశ్వర్రావూ కలిసి నటించిన ప్రతి చిత్రం విజయవంతం అవుతుంది అంది మొన్న వాణిశ్రీ. మీ కామెంట్?

వాణిశ్రీవి పరమ దిష్టికళ్ళు. అలా అందో లేదో వెంటనే ఠక్కున టపాకాయి పేలినట్టు పేలిపోయింది రాజా రమేష్! ప్రతి సన్యాసినీ రాజా రమేష్ అని పిలుస్తున్నారిప్పుడు ప్రేక్షకులు పాపం!!

మొన్న యిందిర, నిన్న బండార్ నాయకె! యిది ఆడవాళ్ళకి చెడ్డ సంవత్సరం! జమున సంగతేమౌతుంది?

వయస్సూ దానికి తగ్గ బుసలుకొట్టే ఒళ్ళూ వున్న పిల్లలకంత యిబ్బంది రాదీ రోజుల్లో. ముసలివాళ్ళనే ముప్పుతిప్పలు పెడుతుంది!

మందలపు రోశయ్య—బండ్ల వారిపాలెం

సుబ్రహ్మణ్యస్వామి 51 కాంగ్రెస్ స్కాండల్స్ బయట పెడతానన్నాడు. ఇంతవరకూ ఎందుకు బయట పెట్టలేదు?

ఎప్పటి కప్పుడు నోట్ చేసుకునే అలవాటులేదు. మరచిపోయుంటాడు!

శుక్లా పత్రికలమీద పరువునష్టం దావా వేస్తాడట?

ఎవరికుందట!!

ప్రధాన మంత్రి మంత్రుల జాపితా (రెండవ సారి) ప్రకటించడంలేదు. కారణం?

ఇప్పుడున్న పంధొమ్మిది మందీ ప్రధాన మంత్రులే. ఎవరి జాపితా వాళ్ళు ప్రకటిస్తారు. చూడండి!

కుల్‌దీప్ నయ్యర్ 'ది జడ్జిమెంట్' వ్రాపి పేరూ డబ్బూ గడించాడు. అలాటి బుక్కొకటి మీరు కూడా రాయకూడదు?

నయ్యర్ వెనకాల గోయంకావున్నాడు. గోయంకా వెనకాల జనతా వుంది. మనకెవరున్నారు మదుపు యివ్వడానికి, ముఖమూ ముఖమూ చూసుకుంటూ ఎదురెదురుగా కూర్చోవడానికి నేనూ మా డాక్టరూ తప్ప!

హిందీ తార జహిరాకు స్నానం చేశాక నగ్నంగా పచారు చెయ్యడం అలవాటట. సర్వెంట్ వీపు నొక్కుతుంటే మహా 'యిది'గా వుంటుందట. కామెంట్ ప్లీజ్?

బ్రహ్మాండంగా విజృంభించి ఓవంద ఊపులు వూపి చెమట్లుకారుస్తూ పని పూర్తిచేసి నిలబడి 'ఎలా వుంది'అని అడిగితే 'నా ముఖం, మా పనిమనిషి యింతకంటె బాగా చేస్తుంది మాలిష్. పరవాలేదు దానికో రూపాయి యివ్వవలసిన అవస్థ తప్పింది' అంది యీ మధ్య ఒక ఛోటాతార. కొంత మందిలో సుఖాలకు చెందిన తిమ్మిరి తడీ లోపించి పెర్వర్షన్ ఏర్పడుతుంది!

పెళ్ళిళ్ళు కాని తారలు సెక్సు ఘట్టాల్లో అంతంత ఎక్స్‌ప్రెషన్స్ ఎలా యివ్వగలుగుతున్నారు. 'అనుభవం' లేని వాళ్ళకిది సాధ్యమా?

అనుభవాలన్నీ అయిపోయి గూడు గడ్డ కట్టుకుపోయిన తర్వాతనే చాలా మంది తొలిసారిగా 'తార' అవుతారు. తార అయిన తర్వాత కూడా ఆ మాత్రం చూపగలుగుతున్నారంటే (మరచిపోకుండా) అభినందించాలి!

ఎ. వెంకటేశ్వర్రావు—కాకినాడ

మనకంటె చిన్నదైనా పెద్దదైనా ఆడదన్నది ఆకర్షిస్తూ మోహం పుట్టిస్తుంది. ఎందుకంటారు?

మనకంటె పెద్దదైతే 'జ్యూస్' బాగా కనిపిస్తూ వుంటుందా విగ్రహంలో. మనకంటె చిన్నదైతే కండలు మరి కాసిని నిగనిగలు చూపిస్తాయి. కడవంత గుమ్మడికాయ కత్తిపీటకు లోకువ. ఆడదాని వయస్సు అడ్డం రాదు మగవాడి కెప్పుడూ!

ఎడిటర్స్ మెయిల్

పి. వి. చలపతిరావు—గుడివాడ

కాగడా పై పేజీలు తళతళా పెళపెళ్ళాడుతుంటే లోపలి పేజీలు మాసిన లంగాల్లా వుంటున్నాయి. కారణం?

పైకి బాగుండాలి ఏదైనా. లోపలెలా వుందన్నది పైది తీసేసినప్పుడు కదా తెలుస్తుంది. ఏ ఆడదాన్నైనా అడగండి. ఇదే చెబుతుంది. అండర్ వేర్లు పై ఫాంటులా యిస్త్రీమడతలు కాబోవు కదా!!

వరుసకాని దాని మీదకూ వయసుగాని దాని మీదకూ మనసుపోతోంది నామిత్రుడికి. మీసలహా?

వరుస మనం కల్పించుకునేది. అవసరాన్నిబట్టీ అందుబాటుకు చెందిన అవకాశాన్నిబట్టీ తీసిపారేస్తూవుండాలి అప్పుడప్పుడైనా. ఇక వయసంటారా—కసీ కామం వున్నచోట వయస్సులూ విగ్రహాలూ వెన్న కరిగినట్టు కరిగి నలిగిపోతాయి ముచ్చటకు చెందిన మధురమైన మూలుగుల్లో మూలమూలల్లో!

కె. ఎస్. రావు—రాజోలు

బోటల్ రివల్యూషన్ ఎప్పుడొస్తుంది?

సినిమాకి వెళ్ళి యింటికొచ్చిన పెళ్ళానికి పట్టిమంచంమీద పారిజాతాలు కనిపించినప్పుడు!

వై. రఘునాథరాజు—వాయిల్పాడు

చాణుక్య చంద్రగుప్త సూపర్ హిట్ అవుతుంది అన్నారు అక్కినేని! నమ్మమంటారా?

అన్నాడూ! ఊరుకోడు కదా! అయినా ఫరవాలేదు. రామారావుగారి జాతకం బలంగానే వుంది!

నేను ఒక హెయిర్ కటింగ్ సెలూన్ ప్రారంభిస్తున్నాను. రిబ్బన్ కట్ చెయ్యడానికి మీ మంజుల వస్తుందా?

అది ఎవరైనా మంత్రిగారు చెయ్యవలసినపని. కొంతమందికి మరీ పనిలేదు. ప్రయత్నించండి!

ఆర్వేటి జగదీష్‌గుప్త—కర్నూలు

సినీరంగంలో ఎలాటి మార్పులొస్తే బాగుంటుందంటారు?

ఏమార్పైనా ప్రజల్లో రావాలి. దీన్నియిలా వుండనివ్వండి!

నేటి కొత్త పిల్లల (తారల) మీద మీ అభిప్రాయం?

కొత్తేమీ కనిపించడంలేదు. ప్రతిపిల్లా ఒక ఐ. ఎన్. ఎస్. విక్రాంత్ లాగే కనిపిస్తోంది నాకు!

ఎన్. లాల్‌బాషా—విశాఖ

సిరిసిరిమువ్వలో అంత ఉన్నతంగా నటించిన రమణమూర్తికి యిప్పుడు వేషాలెన్ని వున్నాయి?



చీరకంటె లంగా మరింత సెక్సును తెచ్చిపోస్తుంది ఆడపిల్లి వైభవాలకు. ఇంట్లో ఎవరూలేనప్పుడు 'అవసరం' ఎంతపనైనా చేయిస్తుంది వాళ్ళచేత. గెడ్డాలూ మీసాలూ అడ్డురావు ఆవేశం జతపడితే. రమాప్రభ వరదగోదావరిలావుంది. నాగేష్ గోదావరిలో కొట్టుకుపోయే సరివీకర్రలా వున్నాడు. ఈ కర్రకూ ఆ నదికీ మధ్య సాగే శృంగారం ఏరాణింపుకి వస్తుందో 'గడుసుపిల్లోడు'లో తెలుస్తుంది!

ఉండే వుండచ్చుకొన్ని. ఆ పేరు పోయేంతవరకూ ఒదిలిపెట్టముగా పరిశ్రమ!!

చాణుక్య చంద్రగుప్త సమీక్ష రామారావుగారు చూపిస్తే రాస్తానన్నారు. చలిచీమలాగ ఏనెల్లూరుకో పోయి చూసి మరఫిరంగులు పేల్చడం మీకు అలవాటే గదా?

మీరన్నట్టు ఎక్కడైనా చూసొచ్చి రాస్తాను. నెల్లూరుకే అని నేను చెప్పను. అభిమాన సంఘాలవాళ్ళు చుట్టూ చేరిపోయి అదిమహత్తరచిత్రరాజం అనేంతవరకూ ఒదిలిపెట్టరు నన్ను. అనవసరంగా నాఉనికి బయటపెట్టిద్దామని ప్రయత్నించకండి!

రాజకుమారి పాత్రలకూ రేప్ సీన్లకూ ప్రసిద్ధిచెందిన రాజశ్రీ వుండగా రాజారమేష్‌లోని పాత్రకు వాణిశ్రీని వెయ్యడం దండగ. ఆమె నటించిన కారణంగానే ఆచిత్రం దెబ్బతిందంటాను. ఏమంటారు?

రాజశ్రీ మీద రేప్ పూర్వంకంటె యిప్పుడు చాలా యీజీ! మీ సజషన్ బాగుంది! జగ్గయ్యగారి కంతయిబ్బందీ అక్కినేనికంతఅప్రతిష్టావచ్చివుండేవి కావు. తప్పో ఒప్పో రాజశ్రీకే చెందిపోయేవి!

బి. ఆర్. భాస్కర్‌రావు—హైద్రాబాద్

జీవితం చాలా చిన్నదట. ఎంతచిన్నది?

ఎంతో ఆశతో ఎన్నాళ్ళో కలలుకనగా కనగా లభించిన సుందరాంగి పొందెంత చిన్నదో అంతచిన్నది. రేపేం జరుగుతుందో మనం చూడలేనంత చిన్నది!!

ఎస్. రవీందర్—పాకాల్

మావూళ్ళో ఒక అమ్మాయివుంది. 16-17 సంవత్సరాల వయస్సు. తెల్లగా పీటుగా సినీతార దీపలా వుంటుంది. నాకెంతో మోజు ఏర్పడింది. ఎలా దక్కించుకోవడం?

కొంతా కనకాలు జాతకానికీ అదృష్టానికీ చెందినవి. మనం రమ్మంటే రావాలనుకుంటేరావు. వచ్చి మీద పడ్డప్పుడు మీపరిస్థితులు బాగుండకపోవచ్చు!

సి. హెచ్. రామమోహనరావు—మత్స్యపురి

కాంచన రోజురోజుకీ నీరసించిపోతోంది. కారణం?

సంతృప్తి పెరిగినా అసంతృప్తి రగిలినా రెండింటికీ కూడా తట్టుకోలేరు కొందరాడవాళ్ళు. పాపం కాంచనది మరీ సుతిమెత్తని మనస్సు లేతతమలపాకువంటి ఆ నాజూకైన విగ్రహంలాగే!!

శృంగార రసాధిదేవత అనదగ్గ జయలలిత వెనక బడిపోవడంలో శోభన్‌బాబు పాత్ర ఎంత?

ఒక్క శోభన్‌బాబు మీదే మీకింత అనుమానం ఏర్పడ్డానికి కారణం?!

జమున శాకాహారిఅన్నా మొరార్జీ మద్యం ముట్టడన్నా నమ్మలేకపోతున్నాను. నిజంగా అంత పెర్‌ఫెక్టా?

మద్యాన్ని అసహ్యించుకునే వాళ్ళు కొంతమంది మూత్రాన్ని సేవిస్తారని తాజాతాజా వార్తలు. మూత్రం ఆరోగ్యాన్నీ పటిష్టతనూ సమకూరుస్తుందట శరీరానికి! తొంభై ఏళ్ళు వచ్చినా కొంతమంది యింత ధృడంగా వుండగలుగుతున్నారంటే సందేహంగానే వుంది కాస్త. జమున శాకాహారి. అంతవరకూ నాకు తెలుసు!


ఆడపిల్లల వెంటబడి వేధించే యువకులకు శిక్ష ఏమిటి?

శిక్షన్నది వెయ్యవలసివస్తే ఆ ఆడపిల్లలకే వెయ్యాలి. దేశంలో ఎంతోమంది ఆడపిల్లలుండగా కొందరి వెనకే ఎందుకు పడతారు చెప్పండి? లోపల లంగాలేని ఒకే ఒక లంగా వేసుకుని దానిమీద లోబాడీలేని లూజు షర్టొకటి పారేసుకుని సౌష్టవాల పిటపిటలనూ జవజవలనూ మగవాడి కళ్ళల్లోకి గుచ్చి గుచ్చి పారేస్తూ గున్న ఏనుగుల్లా నడిచిపోయే వాళ్ళదా తప్పు—ఆకర్షణకు లొంగిపోయి అదుపులో వుండలేక వెంటబడే అమాయకులదా తప్పు? ఆ దుస్తులు విప్పించి చక్కగా నిండుగా చీరకట్టించండి, ఎవడు పడతాడో వెనకాల చూద్దురుగాని!

చక్కని అందచందాలుగల ఒక యువయోగిని తాను శారీరక వాంఛలకు అతీతురాలను అని చెప్పుకుంటోంది. ఆ వయస్సులో కోర్కెలను చంపుకోవడం సాధ్యమేనంటారా?

కొంతమందికి కోరికలుండవు. వుంటే కదా చంపుకుందుకు. కొంతమంది తాగరు. తాగడం తప్పంటారు. కారణం వాళ్ళకి తాగుడు పడదు. నరాల వీక్నెస్, కక్కుకుంటారు తాగితే. అందుకే తాగరు. తాగడం తప్పని మాత్రం చెబుతారు నీతిపరుల్లాగ. ఒక్కొక్క ఆడపిల్ల ఎంతో అందంగా వుంటుంది. ఒళ్ళుంటుంది. కాని మగవాడు సమీపించి ముట్టుకుంటే చాలు కళ్ళు తిరిగినట్టు క్రిందపడి మూర్ఛపోతుంది. అదొక డిసీజ్. మన తారల్లో వున్నారు ఒకరిద్దరు. పాతివ్రత్యం కాదది. నిజంగా ఏదీవద్దనుకున్న యోగినులూ కారు! అదోరకం దురగుణం!

ఎడిటర్స్ మెయిల్



ఆ తల్లి కీ॥ శే॥ జయకృష్ణ (బాలనాగమ్మ నిర్మాత) అర్ధాంగి. పుట్టనున్న బిడ్డనుకూడా చూసుకోలేక పోయాడు ఆ తండ్రి. ఈ మధ్యనే బిడ్డకు మొదటి పుట్టినరోజు జరుపుకుని కన్నీళ్ళతోనే మురిసిపోయింది తల్లి. బాలనాగమ్మలో నటించిన నటీనటులూ పైనాన్షియర్సూ పత్రికలవారూఎందరో ఆశీర్వదించారువచ్చి. ఆ పక్కనున్నాయన బాలనాగమ్మ పైనాన్షియర్ బసిరెడ్డి. యీ ప్రక్కనున్నామె జయమాలిని సోదరి. పత్రికలవారికి కాగడాశర్మయింట పసందైన విందేర్పాటు చేసింది ఉషారాణి (జయకృష్ణభార్యపేరుయిది.) ఖారీవర్ణచిత్రం 'బాలనాగమ్మ' త్వరలోనే బైటపడవచ్చుఅప్పుడు కాస్తగట్టెక్కవచ్చు ఆమె కష్టాలు!

సయ్యద్ ఖాసిం—నర్సారావుపేట

అమాంతంగా ఓ దర్శకుడు మిమ్మల్ని 'ఎ' సర్టిఫికెట్ చిత్రంలోకి హీరోగా బుక్ చేస్తే?

ఛస్తే ఒప్పుకోను. ఏదీవుండదందులో ఆ బాపతు!

శ్రీదేవికూడా కొంపదీసి దీపలా హార్మోన్ యింజక్షన్స్ చేయించుకోవడం లేదుకదా? బరువులు పెరిగిపోతున్నాయ్?

అందరూ ఒకేరకం యింజక్షన్లుచేయించుకోరిక్కడ. ఒళ్ళు పెరగడానికి రకరకాల మార్గాలుంటాయి! దీపకు తెలిసింది అంతే మరి!

మురళీ మోహన్ జయసుధా పెళ్ళి చేసుకోబోతున్నారట?

అదే నిజమైతే యిద్దర్లో ఎవరోఒకరు మూలబడడం ఖాయం! మనకిద్దరూ కావాలి, అశుభం మాట్లాడ కూడదు!

ఎన్. వి. శేషగిరి—హైద్రాబాద్

గిరిజారాణి సౌష్టవాలు పెద్దవని నేను, అపర్ణ సౌష్టవాలు పెద్దవని నాస్నేహితుడూ వాదించుకుంటున్నాం. ఎవరు కరక్టు?

ఇద్దరూ రాంగే. మనకి పనికిరాని సౌష్టవాలు ఎవరికెంతెంత వుంటే ఏంలాభం! పనికొచ్చే పనిమనిషి ప్లాట్ఫారం బెటరంతకంటె! నాకు తెలిసినంతవరకూ అపర్ణ సంపద అంతగా చెక్కుచెదర్లేదింతవరకూ — అక్కడక్కడ కాసిని బటానీలూ నాలుగు వేరుసెనక్కాయలూ నమిలివుండచ్చునేమో చెప్పలేను!

మంజుభార్గవి అపర్ణ విజయభాను గిరిజారాణి వంటి సమున్నత సౌష్టవాలు గల పిల్లలు అంతగా పైకి రావడంలేదు ఫిలింపరిశ్రమలో. కాగా మన సినిమా పురుషులకు పెద్ద సైజులంటే అంతగా యిష్టం లేదనిపిస్తోంది. నిజమేనా?

వాటిని సవ్యంగా పరిశ్రమ పరిధిలోనే వుపయోగించుకోవడం లేదు చాలా మంది. కొన్ని సౌష్టవాలు మరీ పరిశ్రమను ఖాతరుచెయ్యకుండా చుట్టుపట్ల నాలుగైదు రాష్ట్రాలకు విస్తరించిపోతున్నాయి! అందుబాటులో వుండడంలేదు గనుక పరిశ్రమ తమకు పనికొచ్చే వాళ్ళతోనే పబ్బం గడుపుకుంటోంది!!

మిమ్మల్ని అమాంతం ఎత్తుకెళ్ళి ఉదయచంద్రిక వింధ్యసాత్పురాల మీద పడేస్తే ఏమౌతారు?

అలాగే పద్మానీమధ్య అంతంత ఎత్తులున్న ఒక చోట ఒక ఎ. సి. కాటేజిలో. అన్నీ బాగున్నాయిగాని అసలు కథ స్టార్టు కాబోయేసరికి బలమైన కాళ్ళు రెండూ బారుగా జాపేసి లాకులు మూసేసినట్టు చేసేసింది కథ! ఒక్క గిల్లుగిల్లితే లబోమని అప్పుడు సహకరించింది సైకెత్తి. కొంత మందికి ఒళ్ళు తప్ప కోరికుండదు.డబ్బుకి తప్ప సుఖానికి విలువ యివ్వరు!

జి. సత్యప్రకాష్-శ్రీ రంగపూర్

అందమె ఆనందం చిత్రంలో జయప్రదకు సెక్సంటే తెలియదు! ఆ కోరికలంటే భయం! అంత ఎదిగిన తర్వాత అలాంటి వాళ్లుంటారా?

చాలా మంది వున్నారు. ఫిలిం పరిశ్రమలోని అలాటి ఒక తార అవమానాలు పడిపడి చివరికి ఢిల్లీ వెళ్ళి ఆపరేషన్ చేయించుకుని సక్సెస్‌ఫుల్‌గా చక్కావచ్చి కొన్ని రిహార్సిల్సు వేసుకొని ఏడాదితిరక్కుండానే ఓ పెద్ద మనిషిని పెళ్లాడి పిల్లల్నికనికూర్చుంది!

పి. హరిగోపాలరావు—విజయవాడ

ఇంతవరకూ ఏం సాధించినట్టు జనతా ప్రభుత్వం?

వినోబాభావే అంతవాడు భయపడి తనకూ ఇందిరకూ మధ్య నడిచిన ఉత్తరాల్ని తగల బెట్టేంత వరకూ సాధించింది. 'మీసా' వుండాలంటున్నారు కొందరు. ఎమర్జన్సీ అవసరం అనుకోవచ్చు రేపు మరికొందరు!!

ఎం. గౌతమ్—కామారెడ్డి

ఈమధ్య మీరివ్యూలు చిక్కిపోతున్నాయి. కొన్నిటికి రాయడమేలేదు ఎందువల్ల?

రివ్యూరాసి ప్రింటయి మీ చేతుల్లోకి వచ్చేంతవరకూకూడా వుండడంలేదు థియేటర్లలో కొన్నిదరిద్రపు చిత్రాలు! ఆ తర్వాత మళ్ళీ మీరే అడుగుతారు ఆ చిత్రం ఎప్పుడు వచ్చింది ఎప్పుడు పోయింది అని!!

జె. కృష్ణారావు — ఈశ్వరరావుపేట

ఇందిరమ్మకోడలు బాగుందా?

రాను రాను రోజురోజుకీ మెత్తబడిపోతోంది బెంగవల్ల కాబోలు!

నాకు భగవంతుడు కనబడి ఏంకావాలి నీకు అంటే కమ్యూనికేషన్ల మంత్రిపదవి అడుగుతాను. ఇంచక్కా పిద్యాపిన్నాలూ నీలూమెహ్రాలూ.... బాగుందా నా కోరిక?

పరమ దరిద్రంగా వుంది. పోస్టాఫీసుల మినిష్టరుగారికోసం ఏ విద్యాపిన్నా వస్తుందండి బాబూ! దేవుడు కనబడ్తె మీ జాతకం బాగుండలేదనడానికి యీ నిదర్శనంచాలు!!

బెట్ కడతాను. 'అనసూయ' అట్టర్‌ఫ్లాప్. సిద్దమా?

కళాఖండాలకు జనం డబ్బివ్వరని ఒక వాదం వుండనే వుందిగా! తెలుగు వాళ్ళని తిట్టి తిట్టి యిప్పటికే శ్యాం బెనిగల్ గొప్పపేరు తెచ్చుకున్నాడు. అందరూ ఆ చిత్రంకోసమే ఎదురు చూస్తున్నారు!!

వి. శ్రీపతి—శ్రీకాకుళం

మీ మంజుల విజయకుమార్‌ని పెళ్ళాడేసిందట?

ఆ పాడుపని అతడితోనేకాదు నాతో కూడా చెయ్యదీజన్మలో మామంజుల!

కొందరాడవాళ్ళు కాగడాను ఎందుకొన్నారని భర్తల్ని విసుక్కుని అక్షరం ఒదలకుండా చదివేస్తూ వుంటారు. ఏమిటి కారణం?

కాంక్ష వున్నదికూడా చెయ్యిపట్టుకోగానే కాస్తబెట్టు చూపిస్తుంది. తర్వాత ఎలాగూ పనిచేస్తుంది పంగ. ఇదీ అలాటిదే!

కె. సుబ్బారావు—విజయవాడ

మీరామధ్య సురేష్ రామానాయుడుగారు మోహిని అనే అమ్మాయిని ముఖ్యపాత్రకు సెలక్టు చేసినట్లుగానూ మీరు ఆశీర్వదించినట్లుగానూ వ్రాశారు. ఏమైనట్టు మరి యిప్పుడా మోహిని?

టెస్టులన్నీ నేను చేస్తే వీడెవడు అర్ధాంతరంగావచ్చి ఆశీర్వదించడానికని బాధపడివుంటాడాయన! తర్వాత ఒకరోజున ఒక ఫంక్షన్‌లో చూశానా పిల్లను మళ్ళీ. గుర్తుపట్టలేదు నన్ను!

ప్రేమ్‌చంద్—వేల్పూరు

ముద్దు తియ్యగా ఎప్పుడుంటుంది?

పెదవులు చల్లారిపోయిన పెసరట్టులా కాకుండా తరితీపులలో వేడివేడిగా అందించినప్పుడూ మనం మీదమీదకు లాక్కున్నప్పుడూ!

డబుల్ ఊర్వశిలో కొత్త అందాలు కనిపిస్తున్నాయి. కారణం?

నిమ్మకు నీరెత్తినట్టుండే గోదావరికి ఒడ్లు ఒరుసుకుపోయే కొత్తవరదలొచ్చేసినప్పుడు కొన్నికొన్నిచోట్ల కొత్త కొత్త లంకలూ దిబ్బలూ ఏర్పడ్డం సహజం. ఆ కొత్తదిబ్బలూ లంకలూ నదికి అందం తెచ్చేవిగా రూపుతీసుకుంటే యిక చెప్పక్కర్లేదు. శారదకు యిప్పుడలాటి అందాలు వెనకా ముందూ కొన్నికొన్ని ఏర్పడ్డాయి పల్లాల్ని మరింత లోతుగా చూపించే కొత్త ఎత్తులెన్నో ఎదిగి ఎదిగి!

బాలయ్య సినిమాల్లోనే పి. ఆర్. వరలక్ష్మి ఎక్కువగా కనిపిస్తుంది!! కారణం?

అభినవ పార్వతీ పరమేశ్వరులుగా ప్రాభవానికొచ్చిన వాళ్ల వాళ్ళిద్దరూ!! భారతి పొడగరితనం నాకెంతో యిష్టం. మరి మీకు?

ఎడిటర్స్ మెయిల్

మా ప్రతిభవల్ల పిక్చర్లు విజయవంతం కావడంలేదు. అనవసరంగా మమ్మల్ని అందలా లెక్కించకండి. నటన మావృత్తి. ప్రతిఫలం తీసుకోవడంలేదూ? అన్నారు అక్కినేని రైతు కుటుంబం శతదినోత్సవంలో ఆనాడు! ఇప్పుడు మరోలా మాట్లాడుతున్నారు?

మరోలా ఏమిటి ఖర్మ! అసలు కొడతాను, కాటేస్తాను అంటుంటే! ఫెయిల్యూర్స్ పెరిగినకొద్దీ 'బక్కకోపం' ముంచుకొస్తుంది మనిషికి!!

కాంచనకు నాగేశ్వరరావు అంటే యిష్టం. మరి ఆయనకు?

కొత్త కుర్రాళ్ళు వచ్చి పడ్డాక పాత పిల్లలందరిమీదా చిరాకు పుట్టేసిం దిప్పుడు!

ఆడది నిగ్రహాన్ని కోల్పోయే దెప్పుడు?

మగవాడిలో అది మరింత పెరిగినప్పుడు!

అందం అనుభవంలోకన్న ఆరాధనలో పండుతుందని నానమ్మకం. మీరేమంటారు?

ఎప్పుడో ఒకప్పుడైనా సాక్షాత్కార యోగంలేని ఆరాధన నిష్ప్రయోజనం! అనుభవంలేని అందం ఎడారిలో కాచిన ఖర్జూరం. అనుభవంలేని ఆరాధన అన్నం తినకుండా కంచం కడుక్కోవడంలాటిది!!

రెబెల్‌స్టార్ కృష్ణట! మరి పీస్ స్టార్ ఎవరు? శోభన్‌బాబా?

రామకృష్ణ. ఎవరి జోలికీపోడు. ఏ గొడవకీరాడు. ఇల్లూ తిండీ, వుంటే షూటింగు, లేకపోతే పెళ్ళాం గీతాంజలి!!

ఆత్రేయ ఆమధ్య అక్కినేనిని గజదొంగ అన్నారు. అంతేనంటారా?

అది పూర్వం. ఇప్పుడు కాదు. ఇప్పుడా తెలివి తేటలూ ప్రజ్ఞాపోయాయి. దొంగతనానికి వెళ్ళి బజావాయిస్తున్నాడు!

ఆరోగ్యరీత్యా అక్కినేని 'కాస్త' పుచ్చుకుంటారట. మీరు ఏరీత్యా?

ఆరోగ్యానికైతే అది అవసరంలేదని మద్రాసు గవర్నరూ కొందరుడాక్టర్లూ తేల్చేశారిప్పుడు జస్టిస్ సదాశివన్‌తో సహా! ఏదో కాస్త తీసుకున్నప్పుడే హాయిగా నిద్రపోవచ్చు అన్నది నేర్చుకుని వుంటాడు యీమధ్యనే!

యముడి భార్యను గురించి అంతగా ప్రచారంలేదు పురాణాల్లో. జమున వేస్తోందట. ఏముందామె కందులో?

ఏం లేకపోయినా వుండాల్సిందే ఆమెకో వేషం, వుండి తీరాలనుకున్నారు గనుక!

ఒక పత్రికలో ప్రసన్నరాణి తనకు బొత్తిగా ప్రాధాన్యతగల పాత్రలు లభించడంలేదని వాపోయింది. ఎందువల్లనంటారు?

ప్రాధాన్యతగల పెద్దపెద్ద తప్పేలాలూ గంగాళాలూ చాలా వచ్చేశాయి. చిన్న చిన్న పాత్రలకు విలువయివ్వడం లేదిప్పటి నిర్మాతలూ దర్శకులూ. తన పాత్రకు ప్రాధాన్యతను తనే సృష్టించుకోవాలింక!

అలనాడు కాంచనను తెగ పొగిడారు. మొన్న విజయలలితను మెచ్చుకున్నారు. ఇలా ప్లేటు పిరాయిస్తున్నారు. మీ మంజుల విషయంలో మాత్రం మారడంలేదు. అంత అందగత్తెయా ఆమె?

అప్పటికీ యిప్పటికీకూడా సైజులూ బరువులూ మొదట్నుంచీ మూలలూ చెక్కుచెదర్లేదు మా మంజులలో. వీళ్ళందరూ రోజుకోసారి గాలి కొట్టించుకుంటున్నారు. మర్నాడు పేలిపోయిన బెలూన్స్‌లా తయారౌతున్నారు. లంగా తీసేసి మరో లంగా వేసుకుంటేచాలు మరో కొత్త 'కథ'కు దారి చూపించగలదు మామంజుల!

వి. రాజారావు—నెల్లూరు

మా ఇంటి ప్రక్క ఒక అమ్మాయివుంది. ఆ అమ్మాయి నాకేసి చూస్తూ వుంటుంది. నేనూ చూస్తాను, ఆమె నన్ను ప్రేమిస్తోందో లేదో తెలుసుకోవడం ఎలా?

చూపుకీ మనసుకీ సంబంధం తక్కువీ రోజుల్లో. చూడ్డం అన్నది 'అవసరానికి' చిహ్నం. అంతవరకే చూడండి మీరు కూడా!

సి. వి. చలపతిరావు—గుడివాడ

32 కేంద్రాల్లో అడవిరాముడు ఘన విజయానికి కారకులైన ప్రేక్షకులకు లాఠీ ఛార్జీ గాయాలు త్రొక్కిసలాట ఫలితాలు. మీకామెంట్?

అంతేనా! అయ్యో పాపం! చాలా స్వల్పం!

పెద్దిరెడ్డిగణేష్‌బాబు—హైద్రాబాద్

నా మనస్సులోనిమాట ఆమెకు చేరాలంటే చిట్కా ఏమిటి?

ఓసారి కన్నుకొట్టి చూడండి. సీరియస్‌గా చూసిందా నలుసు పడ్డట్టు నలుపుకుంటూచక్కాపొండి. రెస్పాన్స్ యిచ్చిందా అందాల్ని తెగపొగుడుతూ ఓ ఉత్తరం రాసి బ్లౌజులో కుక్కేసి తర్వాత కలుసుకోండి!

ఎస్. ఎ. రహిమాన్—రేణిగుంట

సత్యసాయిబాబా మహద్భుతాల మీద మీ అభిప్రాయం?

నా జోలికెప్పుడూ రాలేదాయన, కొంతమంది తారల కొంపలకు వెళ్ళే దార్లో కనిపించారే తప్ప!



బ్లౌజులేని బాహుమూలాలు అంత అందంగా వుండవు ఆకలిగొన్నవాడికి కాస్త కసి పుట్టిస్తాయేతప్ప. "బ్లౌజు తీసేసేంతవరకూ నేనాగలేను వచ్చేముందే తీసేసిరా" అని అర్థించివుంటాడు అర్భకుడెవడో? అర్జంటు సుఖాలకు బ్లౌజు పెద్ద అడ్డమౌతుందన్న సత్యాన్నిదేన్నో నిరూపించబోతున్నారు "జీవితంలో వసంతం" నిర్మాతలు జయమాలిని మీద! దండ తిరిగిన వంపులో మేథమిటిక్స్ క్షుణ్ణంగా నేర్చుకోగలరు ప్రేక్షకులు!

ఎ. వీరబ్రహ్మాచారి—మిర్యాలగూడా

ఆశించిన దానికోసం మానవుడు విశ్వ ప్రయత్నం చేసికూడా విఫలమైతే?

ప్రయత్నంవరకూ అవసరమే దేనికైనా. విశ్వప్రయత్నంవల్ల ఫలితం వూడిపడదు. ఫలితం అన్నది సాధారణంగా మీ ప్రయత్నం లేకుండానే యిస్తాడు భగవంతుడు, ఆ రాతంటూ మన నుదుట వుంటే!!

లొంగని ఆడదాన్ని మత్తు మందిచ్చి రేప్ చేసి పారెయ్యొచ్చు. డాక్టర్లకు శుభ సందేశం రాజారమేష్ చిత్రం. ఏమంటారు?

మనడాక్టర్లు సినిమాలు చూసి కొత్తగా నేర్చుకునేదేదీ లేదీరోజుల్లో. పేషంట్లిస్తున్న 'మత్తుమందు'తో డాక్టర్లు నీరసంగా తూలుకుంటు కొంపలకు చేరి బాత్‌రూములో బోర్లాపడిపోతున్నారు కాలో చెయ్యో విరగ్గొట్టుకుంటూ!!

పి. రాజేంద్రకృష్ణ—కూకట్‌పల్లి

రామారావు సావిత్రి అనార్కలి పాదుకా పట్టాభిషేకం తీస్తున్నారు. కొత్తకథలు లేవా?

ఈ కథలు కొత్తవే. రిలీజయాక చూడండి నామాటమీద నమ్మకం లేకపోతే!

పెళ్ళికాని వాళ్ళకంటె అయినవాళ్ళే కాస్త తొందరగా లొంగుతారు. ఇది నా అనుభవం. ఏమంటారు?

ఎక్కడ సాధించారు విజయం? కాస్త అడ్రస్ చెబుతారా! మానాయనే!!

కె. ఎస్. రావు—రాజోలు

సూర్యకాంతం డిమాండ్ తగ్గింది. కారణం?

తెలుగు సినిమాల్లో కామెడీ ఎక్కడచచ్చిందిగనుక యిప్పుడు!

మా ఇంట్లో ఒక పనిపిల్లను పెట్టింది మా ఆవిడ. అచ్చు కారదలా వుంటుంది. నాకేసి మా ఆవిడ చూడకుండా అదోలా చూస్తోంది. ఏం చెయ్యమంటారు?

ఏమీ చెయ్యొద్దు రెండుగంటలైనా వ్యవధి యిచ్చి మీఆవిడ ఏ సినిమాకో పోతేతప్ప. కాస్త చనువు చేసుకుని 'అలా చూడొద్దు మా ఆవిడ చూస్తుందనా' అనికూడా చెప్పెయ్యండి. లేకపోతే ఆ చూపు మీఆవిడ ఏక్షణంలోనైనా చూసిందా కొంప కూలిపోతుంది. ఆ చూపు మళ్ళీ కనిపించదు!

అమ్మనీ కూతుర్నీ యిద్దర్నీకూడా అనుభవించడం మహా పాపమంటాను. ఏమంటారు?

నిజమే మరి ఒకరిసంగతి మరొకళ్ళకు తెలిస్తే!

చెల్లెల్ని ప్రేమించి మోసగించి అక్కను పెళ్ళాడడం న్యాయమా?

అక్కను పెళ్ళాడిన తర్వాత యింక చెల్లెలికి మోసం ఎలా జరుగుతుంది? తప్పకుండా న్యాయం జరుగుతుంది. బాధపడకండి!

జయసుధ జయచిత్ర జయప్రద ఎంతమందొచ్చినా బి. సరోజాదేవి కృష్ణకుమారి వంటి అందగత్తెలు కనబడ్డంలేదు. కారణం?

ఎక్కడికక్కడే చాలని సరిపెట్టేసుకోగల మనస్తత్వం ప్రబలంగా పెరిగిపోయింది ప్రేక్షక పురుష పుంగవుల్లో. కొన్నాళ్ళుపోతే గిరిజారాణి పుష్పకుమారి కథానాయికలుగా వచ్చినా భరించగలరు వీళ్ళు!



మబ్బుల్లో చందమామలావుంది మిసమిసలాడుతున్న దుస్తుల్లో. హిమతుషారంలో విరిసి పెను సెక్కిన మల్లెపువ్వులా వుంది ముఖం. వర్ణించడానికి అంతగా ఏమీ కనబడ్డంలేదు ప్రశంసించదగ్గ ప్రసన్నత తప్పితే. పెద్దపెద్ద సౌష్టవాలే కాదు కొన్నికొన్ని కమ్మని ప్రసన్నవదనాలుకూడా చరిత్రల్ని తారుమారుచేసిపారేస్తాయప్పుడప్పుడు. యీ వేషంలో జయసుధ ఏ 'చరిత్ర'ను సృష్టిస్తుందన్నది 'మల్లెపూవు'లో తెలుస్తుంది మనకు !

నాలుగులక్షల్లో కలర్ సినిమా !

శ్రీ బి. ఎస్. నారాయణ దర్శకత్వం వహించిన "ఊరుమ్మడి బ్రతుకులు" చిత్రానికి నేషనల్ ఎవార్డుల్లో రీజనల్ ఎవార్డు వచ్చింది. శ్రీ నారాయణ చాలా కాలంగా సైలెంట్‌గా తీసేశారు యీ చిత్రాన్ని! ఖర్చు నాలుగు నాలుగున్నర లక్షలకు మించి కాలేదట. అందునా అది కలర్‌ఫిలిమ్. పరిశ్రమ క్రిందా మీదా పడిపోతోంది 'ఎలా సాధ్యం యింత తక్కువ ఖర్చులో?'అని. శ్రీ నారాయణ వెంటనే నిర్మాతలందర్నీ సమావేశ పరిచి 'ఎలాసాధ్యం' అన్నసమస్యకు చెందిన పాఠాలు కొన్ని నేర్పాలి. అందునా ఎవరూ వూహించని తన చిత్రానికి ఎవార్డు ఎలా తెచ్చుకోగలిగారు అన్నదికూడా పరిశీలనార్హమే. కరంత్ అధ్వర్యాన ఏర్పడ్డ కమిటీ ఎన్నికయిది. కన్నడ చిత్రానికి పెద్ద ఎవార్డూ 'బర్డ్స్ ఆఫ్ ది సేమ్ ఫెదర్' లాటి సన్నిహిత సమభావుకులైన మిత్రులకు కనీసం చిన్న ఎవార్డులూ రావడంలో వింతలేదు. 'ఊరుమ్మడిబ్రతు'ల్ని నారాయణ మద్రాసులోని పాత్రికేయులకు చూపించలేదు. బహుశా ఎవార్డు వచ్చింది గనుక యిక చూపవచ్చునేమో. ప్రేక్షకులు అదృష్టవంతులు. 'ఎవార్డు' చిత్రాన్ని చూసేస్తున్నారు కొంచెం కొంచెంగానైనా!

హిపోక్రసీ లేని చక్కటితార

ఈ సారి ఉత్తమనటి లక్ష్మి. ఈమె ఉత్తమనటిగా 'ఎన్నికయే సమయానికి పద్మశ్రీలు పోయాయి! లక్ష్మిని ఉత్తమనటిగా ఎన్నుకోవడం (ఒక తమిళ చిత్రంలో) శతధా ప్రశంసనీయం. భారత దేశపు నటీమణుల్లో అగ్రతాంబూలం ఆమెదే అని యీమధ్యనే అన్నాడు ఒకప్రశ్నకు జవాబుగా కాగడాశర్మ. తనలోని వ్యక్తిని మూల పారేసి నటినిమాత్రమే ముందుకు తెచ్చుకుంటుంది లక్ష్మి. ఆమె నటించిన ప్రతి చిత్రంలోనూ ఆమె విపరీతంగా రాణించింది. చిత్రం ఫెయిలయినా ఆమె మాత్రం మిగిలిపోతుంది ప్రేక్షకుల బుర్రల్లో.చక్కటి ఆసెక్సీ విగ్రహానికి అంత ప్రతిభ జతపడ్డం సుకృతం. సరిగ్గా ఆమెకు నేషనల్ ఎవార్డు వచ్చేసమయానికి ఆమె పద్మాలయవారి 'పట్నవాసం' లో నటిస్తోంది. ఈ మనిషికి హిపోక్రసీలేదు. ఒకణ్ణి పెళ్ళాడింది. ఆడానని చెప్పింది. ఒద్దనుకుంది. బాహాటంగా ఒప్పుకుంది!

ఆశా విష వలయం యీ ఫిలిం పరిశ్రమ

నిర్మాతలు పరిశ్రమ మనుగడ సాఫీగా సాగడంకోసం కొన్ని నిర్ణయాలు తీసుకొన్నారు యీమధ్య. అందులో బలవంతంగా శతదినోత్సవాలు జరిపించడం మానుకోవడమన్నది ఒకటి. ఈ నిర్ణయానికి ప్రముఖంగా పక్కా తాళం వేసింది ముఖ్యంగా ప్రముఖ హీరోలే. చక్రధారి సెక్రెటరీ బంగారు బొమ్మలు శతదినోత్సవాలు జరుపుకున్నాయి. క్షేత్రయ్యకూ రాజారమేష్‌కూ ఆ అవకాశం అంతగా ఏర్పడలేదు ! ఇవి నిజంగా శతదినోత్సవాలు జరుపుకున్నాయా అన్న ఒక ప్రశ్నకు ఒక ప్రముఖ నిర్మాత "నిర్ణయాలు తీసుకోవడం అన్నది మరొకళ్ళ తృప్తికి. అమలు జరపకపోవడం అన్నవి మా సంతృప్తికి. మాలో కొంతమంది యితరులకు ద్రోహంచేస్తూ వుంటాం. మరి కొంతమందిమి ఆత్మ ద్రోహం చేసుకుంటూ వుంటాము. ఆత్మవంచనలో కూడా ఒకరకం ఆనందం వుండేది యీ ఒక్క పరిశ్రమలోనే" అన్నారు! ఒక హీరో చిత్రం పందవరోజు ప్రదర్శింపబడుతుంటే తనచిత్రాన్ని నాలుగో వారంలో తీసేస్తానంటే ఏ హీరో ఒప్పుకుని వూరుకోగలడు గనుక! పదిహేను లక్షలు ఖర్చుయిన చిత్రానికి అయిదారు లక్షలు నష్టంరాగా మరోరెండు లక్షలు ఎదురిచ్చి హండ్రెడ్‌డేస్ జరిపిస్తున్నాడునిర్మాత; భవిష్యత్తులోనైనా ఆ హీరో బాగుండి తనబాగును చూడకపోతాడా అన్న ఆశతో. ఆశా విషవలయం యీ పరిశ్రమ! అబద్ధాలతో బ్రతికేస్తోంది!!

అవునట! మంజుల పెళ్ళిచేసుకుందట!

మంజుల పెళ్ళిచేసుకుంది. స్పష్టంగా బయటపడిందిప్పుడు. మొదట 'చేసుకుంది' అని తమిళ పత్రికలు ప్రకటించాయి. 'లేదు' అన్న ఆమె ఖండనను కూడా ఆ పత్రికలే ప్రకటించాయి. సొంత భార్య దగ్గర డైవర్సు తీసుకుంటే తప్ప, లేదా రెండోపెళ్ళికి ఆమె అనుమతి లభిస్తేతప్ప రెండో పెళ్ళి చేసుకున్నట్టు పెళ్ళికొడుకు బయట పడకూడదు. అలాటి ఆలస్యమేదో జరిగుంటుంది 'నిజా'న్ని మొదట నిర్భయంగా ఒప్పుకుందుకు. లేకపోతే అవును అని ఒకసారి కాదు అని మరొకసారి కళవళపడదు కనకాంగి! ముగ్గురు నలుగురు పిల్లలున్న హీరో (తమిళ) విజయకుమార్ రెండో పెళ్ళి చేసుకుందుకు యింత సులువుగా మార్గం సాధించుకోగలగడం ముదావహం. ప్రగతికరం. డైవింగుకి సహజంగా పాతకారు ప్రశస్తం. యిద్దరూ ఆరితేరిన ఘటాలే గనుక యీ కొత్త సాంసారిక జీవితం మూడుపువ్వులూ ఆరు కాయలుగా భాసించవచ్చు. రా గా పో గా యిద్దరూ తారలైనప్పుడే వస్తుంది కొత్త చిక్కు. పరిశ్రమ గుర్రుగా చూస్తుంది కృష్ణనీ విజయనిర్మల్ని చూసినట్టుగా; ఆ యిబ్బంది రాకుండా జాగ్రత్తపడ గలిగితే యిద్దరూ వుంటారు తెరమీద. లేకపోతే ఎవరో ఒకరు మరొకరి కోసం "త్యాగం" చెయ్యక తప్పదు! పెళ్ళికి ముందు నిన్న మొన్నటిదాకా మంజుల జీవితం మరో ప్రముఖ నిర్మాతకు ముడిపడివుంది. అందుచేత ఆమె పెళ్ళిని 'ఆమోదించలేకపోయారు' అభిజ్ఞులు. ఆ నిర్మాత "త్యాగం" మరింత గొప్పది అనుకోక తప్పదిప్పుడు. విజయకుమార్ సాహసం మరికొందరికి దారి చూపిస్తుందని ఆశిద్దాం. జయలలిత వివారించకూడదు. విజయాన్ని సాధించుకోవాలి!!

భరాటూలు

హీరోలందరూ ఒక చిత్రంలో?!

పద్మాలయ నిర్మాతలు హనుమంతరావు ఆదిశేషగిరిరావులనుంచి 'సెన్సేషనల్ న్యూస్' ఒకటి వినబోతోంది త్వరలోనే—అంటే పది పదిహేను రోజుల్లో — ఆంధ్రదేశం. ఏమిటా సెన్సేషను? పెద్ద ఎత్తున ఛత్రపతి శివాజీ తియ్యడమా—కాదు. అది ఎప్పటికైనా తీస్తారు, యిప్పట్లో కాదు. పోతే విజయవాడలో స్టూడియో కట్టడమా — [illegible], వా[illegible]కల్లో వార్తలు తప్ప. మరి ఏమిటా సెన్సేషను? ఒక్కటే వుంది వినదగినది. కొన్ని హిందీ చిత్రాల్లో ప్రముఖ హీరో లందరూ నటించినట్టుగా వీరు తియ్యబోయే ఒక సాహసిక గాధలో తెలుగు ప్రముఖ హీరోలందరూ నటిస్తారా?— అదే అనుమానంగా వుంది. రామారావు నాగేశ్వరరావు శోభన్‌బాబు కృష్ణ కృష్ణంరాజు రంగనాథ్ మురళీమోహన్ శ్రీధర్ అందరూ వుంటారా యీచిత్రంలో? వుండడానికి వీల్లేదు. వుండరు. ఇది ఒక వాదం. ఏది ఏమైనా 'పది పదిహేను రోజుల్లో మీరు నమ్మలేని సెన్సేషనల్ న్యూస్ చెబుతాను' అన్నారు హనుమంతరావు కూడా! ఎదురు చూడచ్చు ఆంధ్రులు. పోతే ముఖ్యంగా పరస్పరం గుద్దుకు చచ్చే అభిమాన సంఘాలు!!

అక్కినేనికి సన్మానాల సీజనిది

అక్కినేనికి ప్రతి పదేళ్ళకీ ఒక సన్మానాల సీజను వస్తుంది. దెబ్బమీద దెబ్బ తింటున్నప్పుడు సన్మానాలమీద సన్మానాలు ఎంత ఉపయోగపడతాయో అనేకసార్లు సోదాహరణంగా నిరూపించారు అక్కినేని. ఈ మధ్యనే హైద్రాబాద్‌లో నందమూరి అభిమాన సంఘాలు అక్కినేనికి ఘన సన్మానం జరిపించడం పాఠకులకు తెలుసు. ఇతరసన్మానాలకీ నందమూరి అభిమానులు జరిపిన సన్మానాలకీ ఎంతో తేడావుంది. ఇంత వరకూ జరిగిన సన్మానాలకి యిది 'రత్యంతము'లాటిది. చాలా హాయిగా హేపీగా వుంటుంది యిలాటి సన్మానం సన్మానితుడికి. ఇది ఇటీవల ఏర్పడ్డ శుభపరిణామం. చాణుక్య చంద్రగుప్తను త్వరలోనే చూడబోతున్నారు ప్రేక్షకులు. సాధారణంగా ఎన్. టి. ఆర్. నటించిన చిత్రాలన్నిటిలోనూ ఆయన ముందు అక్కినేని వీగిపోతూనే వచ్చారు. ఉదాహరణలు భూకైలాస్ గుండమ్మకధ శ్రీ కృష్ణార్జున యుద్ధం వగైరాలు ఎన్నో వున్నాయి. యం.జి. ఆర్.కీ శివాజీకీ నటనలో ఎంతవ్యత్యాసముందో యీ యిద్దరికికూడా అదే వ్యత్యాసంవుంది. నందమూరి విగ్రహం ముందు అక్కినేని వీక్. అక్కినేని ప్రతిభముందు నందమూరి వీక్. ప్రతిభను పర్సనాలిటీ డామినేట్‌చేసి ఓడించి పారెయ్యడం సర్వ సహజం. చాణుక్య చంద్రగుప్తలో నందమూరి పర్సనాలిటీ ముందు అక్కినేని 'బలహీనత' కనిపించకూడదు. అందుకీ సన్మానాలు ఎంతైనా అవసరం. ఇది ప్రేక్షకులకు బ్రైన్ వాష్. సైకలాజికల్ ట్విస్టు!

తదుపరి చిత్రానికి ఎడ్వాన్స్ శుభాకాంక్షలు !

తెలుగుదేశంలో ఒక చిత్రం 32 కేంద్రాల్లో శతదినోత్సవాలు జరుపుకోవడం చాలావిడ్డూరమైనసంగతి. సత్యచిత్రవారు మహా అదృష్టవంతులు. రామారావుది యిప్పుడు ఎదురు లేని కాలం. అడవిరాముడు శతదినోత్సవం విజయవాడలో జరిగాక ఒక రోజున మద్రాసులోని పాత్రికేయులకు 'పసందైన' పార్టీ యిచ్చారు నిర్మాతలు. అదే రాత్రి విశాఖనుంచి వచ్చిన ఒకరిద్దరు మిత్రులు ఒక ఫైవ్‌స్టార్ హొటల్లో పెద్ద పార్టీ ఏర్పాటుచేశారు కాగడాశర్మకు, కనువిందైన అందాలనెన్నిటినో కళ్ళముందు పారేసి. అడవిరాముడికి జనం ఎక్కినట్టుగా యీగున్న ఏనుగుల్ని కాదనలేక కాగడాశర్మ సత్యచిత్రా 'కంపెనీ'కి కాస్త గుర్కైకొట్టక తప్పలేదు. సత్యచిత్ర అధినేతల తదుపరి చిత్రానికి కూడా యిప్పుడే శుభాకాంక్షలు చెప్పేద్దాం! పాత్రికేయుల పట్ల యింత గౌరవభావంగల నిర్మాతలు పన్నగిల్లిపోతున్నారీ రోజుల్లో !



రంగూ రుచీకావు ఆడపిల్ల అందానికొలతలు.వయస్సూ పొడుగూ అందం లేనిదానికి కూడా ఒకరకం అందాన్ని తెచ్చిపెడతాయి. హేమాచౌదరి నల్లగా వుంటుంది. నలుపు రాణింపుకు వచ్చింది నిహారైన ఆ నిలువెత్తు షోడుగులో. దానికి తొలి వయస్సు జతపడింది. వేడివేడి గారె పొడుగైతే అందు[illegible] కావలసిన [illegible] చెట్నీ వయసౌతుంది పోలికలు చెప్పాలంటే. యీ నిజాన్ని నిజం'లో నిరూపిస్తుందామె నారాయణరావు సరసన !

అప్పటికంటె యిప్పుడే, మెరుగాం?

రెండు దశాబ్దాల క్రిందట నిర్మించబడ్డ శ్రీ పి. పుల్లయ్యగారి 'అర్ధాంగి' మరోసారి విడుదలైందిప్పుడు. ఇప్పటికంటె అప్పటి టెక్నిక్ ఏం వెనకబడింది గనుక అనిపిస్తుంది చిత్రం చూస్తుంటే. కథకూ కథనానికీ దర్శకుడి భావనావైభవానికీ విలువ తప్పితే ఆరోజుల్లో ఆర్టిస్టుల డామినేషన్‌కి తావుండేది కాదన్న సత్యాన్ని ప్రేమప్రేమునా చూడచ్చు ప్రేక్షకులు. విగ్గులు లేకపోయినా హైర్‌డ్రెస్‌లు లేకపోయినా ఐబ్రోసవంటి అలంకరణలు కొరవడినా పాత్రల్లో నటీనటులు ఎంతగా రాణించారో భాసించారో చూడచ్చు యిందులో."నేను అక్కినేనిని. ఐసలు కొడతాను. కాటువేస్తాను" అన్న అహం తొంగి చూసే అక్కినేని కనబడడు మనకీ చిత్రంలో. సావిత్రివంటి నటిని మనం మళ్ళీ చూడలేదు అనిపిస్తుంది సినిమా చూసి కొంపకు చేరాక. ఇటీవల తల్లివేషాలు చాలామంది వేస్తున్నారు చాలా చిత్రాల్లో బోరుకొట్టి సిగరెట్టు వంకతో బయటకుపోక తప్పదంలేదు. అర్ధాంగిలో తల్లిని (శాంతకుమారి) మరచిపోలేం.తక్కిన పాత్రల సమున్నత గమనాన్ని అడుగడుగునా స్థంభింపజేస్తూ నేనే యీకథకు ప్రాణాన్ని అని నిరూపించుకునేది యీ తల్లి. అలాగే జగ్గయ్యకూడా. అప్పటివిలన్ పాత్రలకూ యిప్పటివిలన్ పాత్రలకూ ఎంతతేడా! అతి చిన్న పాత్రలుకూడా (చదలవాడ కుటుంబరావు పాత్ర ఒక ఉదాహరణ) ఎంత సహజంగా తీర్చిదిద్దారో శ్రీ పుల్లయ్యగారు! ఏమైంది యిప్పుడా ప్రజ్ఞ ఆయనలో?నటీనటులూ వాళ్ళ కొచ్చిపడ్డ డామినేషనూ తినేశాయా!?

జైలుకి పోయేవాళ్ళకి కాస్తకంపెనీ అవసరం

ఎమర్జన్సీలో ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న హిందీచిత్రం 'కైసాకుర్సీ కా' డబ్బాలు కాళ్ళొచ్చి ఓరాత్రిపూట సమాచారశాఖ కార్యాలయం నుంచి మారుతీ ఫాక్టరీదాకా నడిచి వెళ్ళాయి. అక్కడ కాళ్ళూ కీళ్ళూ విరగ్గొట్టి ఆనవాలు కూడా తెలియకుండా దహనం చేసి పారేశారు సంజయ్‌గాంధీ శుక్లాలు. ఇద్దరి మీదా కేసులు నడుస్తున్నాయి. ఇద్దరూ నిర్దోషులమనే అంటున్నారు. కాగా డబ్బాలకు కాళ్ళు రావడం ఒక్కటే వాస్తవం అయివుంటుంది! వాస్తవం మరోలా ఋజువయితే యిద్దరూ కొన్నాళ్ళు 'స్టేట్‌గెస్టు'లుగా వుండిపోక తప్పదు. మొరార్జీదేశాయ్‌నీ జయప్రకాష్‌నూ కంపెనీకూడా లేకుండా ఒంటరిగా జైళ్ళలో పారేశారు ఆరోజుల్లో వీళ్ళు. తమకు జరిగిన ఎక్స్‌పీరియన్స్‌తోనైనా యిప్పుడు మొరార్జీ యీనిందితులకు "కంపెనీ" ఏర్పాటు చెయ్యడం బాగుంటుంది. రుక్సానాలూ నీలూమెహ్రాలూ కేండీలూ కాదనరు! కంపెనీ లేకుండా ఏకాకుల్ని చేసి ఎవర్నీ జైళ్ళలో పారెయ్యడం అంత నీతికాదు. మొరార్జీ నిన్నటిదాకా చెప్పిన గోడు యిదేకదా! కాగా తను పడ్డబాధ సంజయ్ శుక్లాలు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అయన!



ఆడదింత నీరసంగా ఒదగడం మగవాడి సమర్థతకు పూర్తిగా నిదర్శనం. నలుగుడికీ సంతృప్తికీ చెందిన సుఖపారవశ్యం యింకా నరాల్ని అంటిపెట్టుకునే వుందామెలో. ఇలాటి చేలువున్న పల్లెటూళ్ళలో ప్రతిపాతిక గజాలకీ యిలాటి ఘట్టమొకటి తప్పకుండా వుంటుంది. "పగడాల పడవ" తీస్తున్న నిర్మాతలకు యీస్థలాలూ పడకలూ బాగాతెలుసన్న దానికి యీ దృశ్యమే నిదర్శనం. పరవశిస్తున్నది విజయలలిత. పొగరుగా కూర్చున్నది చంద్రమోహన్ !

సినిమా తారలూ రాజకీయవాదులూ

సినిమా తారలకూ రాజకీయవాదులకూ చాలా పోలికలు వున్నాయి. తనను యిప్పుడు కేంద్రప్రభుత్వంగాని,అందులోనిపెద్దలుగాని,తనరాష్ట్రమైనబీహారు మంత్రులుగాని కేర్ చెయ్యడం లేదనీ ఒక్క సలహా అయినా అడగడంలేదని బాధపడిపోయారు యీ మధ్య 'లోక నాయకుడు జయప్రకాష్'! ఈబాధ నిజానికి శుద్ధ అనుచితం.రాజకీయాల చరిత్ర తెలిసినవాళ్ళెవరూ యిలా బాధపడరు. ఎవరి కారణంగా ఇందిరాగాంధీ ప్రధాన మంత్రి అయిందో ఆ కామరాజును తొక్కిపారెయ్యలేదూ? పైగా సిండికేట్ అని ఆయన్ని బ్లాక్‌మైల్ చెయ్యలేదూ? ఇప్పు డాపని జనతా వాళ్ళు జయప్రకాష్‌పట్ల చేస్తున్నారు. పైకి ఎక్కించిన వాళ్ళని పడగొట్టి పాతిపెట్టకపోతే వాళ్ళు రోజూ ఆక్రమించుకుని అధికారం చెలాయిస్తారు. ఇది సినీసపు రాజకీయం. ఈ రాజకీయం రాజకీయవాదులు సినిమాతారల దగ్గర నేర్చుకున్నారా సినీతారలు రాజకీయవాదుల దగ్గర నేర్చుకున్నారా అన్నదే అర్థంకావడంలేదు అస్మదాదులకు! పైగా జయప్రకాష్ అవసరమైతే తాను తన

(తరువాయి 10 వ పేజీలో)

ఒక ప్రముఖ తెలుగు తారమీద ఆరోపించబడ్డ బ్రోతల్‌కేసు యిప్పటికీ సైదాపేట కోర్టులో నడుస్తూనేవుంది. అయిపోలేదు. ఆమధ్య పదిమందీ చెప్పుకున్నారు జర్మానా వేశారనీ కట్టేసి వచ్చిందనీ. నిజానికి అది కంటెస్టు చెయ్యవలసినకేసే, వ్యభిచారంచేసే వాళ్ళందరూ పట్టుబడ్డం లేదు. వ్యక్తిగత కార్పణ్యాలతో కొందరు 'వ్యభిచార నేరాల మీద' కోర్టులకు లాగబడుతూ వుంటారు. ఆడదై పుట్టడం ఒక్కటే అపరాధం. ఆరోజున ఆ పిల్ల కన్నీళ్ళు చూస్తే ఆ ఆరోపణ నిజమనిపించదు హృదయమున్న ఎవరికైనా. కళాకారులపట్ల కనీసపు అభిమానం వుండాలి అధికారులకు. ఒక్క ఆ తారే కాదు. ఆ తారను అల్లరి పెట్టాలనుకున్నారు గనుక బజారు కెక్కించబడింది. అనేక మంది గుట్టుచప్పుడు కాకుండా జుర్మానాలు కట్టేసి వస్తూనే వున్నారు నిజంగా నేరం చేసినా చెయ్యకపోయినా. సుబ్బలక్ష్మి అనే తార అరెస్టయితే సుబ్బలక్ష్మే పోనక్కర్లేదు కోర్టుకి. నేనే సుబ్బలక్ష్మినని వెళ్ళి మరొకతె ఎవతైనా కట్టేసి రావచ్చు ఆ జుర్మానా. కొన్నిచోట్ల ఎంత అల్లరిపెట్టినా ఆగ్రహం తీరదు. ఆడదాని ఉసురు అంతమంచిది కాదు. ఎప్పుడో మొత్తంగా కట్టికుడుపుతుంది *

స్పెషల్ న్యూస్

(12 వ పేజీ తరువాయి)

ప్రవేశంచేసి పతనమౌతున్న జాతిని పరమాత్ముడు అవతారాలుదాల్చి నిలబెట్టినట్టుగా నాలుగు జుర్కీలిచ్చి మూడు పూపులు పూపి నిలబెట్టి ఆడతనాన్ని నిద్రలేపి మగతనాన్ని మరింత ముందుకు నడిపిందనీ అభినందించారు సభ హర్షధ్వానాల మధ్య.

తర్వాత మహా సభ మొత్తం ముక్త కంఠంతో హర్షధ్వనులు సలుపుతుండగా అధ్యక్షుల కోరికమీద జ్యోతిలక్ష్మి చీర విప్పి పక్కనున్నఒక మహామహిళచేతిలో పెట్టి లంగాబొందు చర్రున లాగిపారేసి అధ్యక్షుల ముఖాన పారేసి పైబ్లౌజు తీసి పారేసి ఎత్తులు కులికే కదుమెత్తని 'బాడీ'తో మాత్రమే నిలబడింది సభకు నమస్కరిస్తూ. సభాధ్యక్షులు జ్యోతిలక్ష్మి తొడలకు శాలువా కప్పగా కనకలక్ష్మిగారు తొడల మధ్య తిలకందిద్ది ఒడలంతా మంచి గంధం రాసింది. పువ్వులజల్లు మధ్య తొడలు వాడాపు ములిగిపోగా అందులోంచి ఆమె అడుగులు తీసి పైకి వస్తున్నప్పుడు అదొక మహాశక్తి విశ్వరూపంగానే భావించి చప్పట్లు కొట్టింది సభ. సభానంతరం పుర వీధుల్లో జ్యోతిలక్ష్మి తొడలు ఓపెన్ కార్లో నిలబడి వూరేగాయి పోలీసు పటాలం మంచుకొచ్చి మీదపడుతున్న జన ప్రవాహాన్ని అదుపులో పెడుతూండగా.ఆ రాత్రి కొన్ని ఫైరింగ్స్ జరిగినట్టుకూడా కడపటి అనధికార వార్త.

(From our Missing Correspondent)

మాటా-మంతీ

మగతారలకు ఆడతారల లొంగుబాటు
కోర్టులపాలౌతున్న సినీకళాకారిణులు

ఎప్పుడూ పైనున్న హీరోలు తమ మోనాపలికి ఏదో ఒక కుట్రచేస్తూనే వున్నారు. ఇంకొకరు ముందుకు రాకూడదు. తమ ఆధిక్యతా తమ అంతస్తూ మరింత పెరగాలంటే పెరుగుతున్న వాళ్ళ కాళ్ళు విరగ్గొట్టాలి. అందుకు ఎన్నో పథకాలు. పద్ధతులు. అందుకోసం అర్ధాంతరంగా ఆత్మీయతలు. కలయికలు. నిన్న మొన్నటి విరోధాలు యీరోజు స్నేహాలు. కొన్నాళ్ళు పంపిణీ వ్యవస్థల్ని గుప్పిట్లో పెట్టుకుని కూర్చున్నారు. మరికొన్నాళ్ళు ప్రముఖ వ్యవస్థల్ని తమకు తాముగా సృష్టించుకున్నారు.అయినాకాలంమారింది. యువతకు ధైర్యం వచ్చింది. వాళ్ళకూ అవకాశాలు వచ్చాయి. గొప్ప గొప్ప చిత్రాలు తీశారు. గొప్ప చిత్రాల్లో రాణించారు. ప్రజారాధనలో కొంత భాగాన్ని ఆక్రమించుకున్నారు. పైనున్న వాళ్ళకి పలుకుబడి సన్నగిల్లుతోందనుకున్నారు. మళ్ళీ వ్యూహాలు. మళ్ళీ ప్రచ్ఛన్న సమరాలు. దెబ్బలు తింటూనే 'మాకు వాళ్ళంటే ఎంతో భక్తి' అంటున్నారు ధైర్యస్థైర్యాలు సడలుతున్న కుర్రాళ్ళు. ఇది భక్తి కాదు భయం అన్న సంతృప్తి ఏర్పడుతోంది పెద్దవాళ్ళలో. పైనున్న వాళ్ళు మోనాపలీ కుట్రలకు పైకిరామన్న వాళ్ళు ఎల్లకాలం యిలా లొంగవలసిందేనా ?

ఎల్లకాలం ఏ పెద్దలో మాత్రమే వర్ధిల్లవలసిందేనా? కొత్తగా పైకొచ్చిన వాళ్ళని కుర్రహీరోలు అనాలా కుర్రకుంకలు అనాలా? ఎందుకు భయాలు! ఎందుకీ కుట్రలు! ఇంకొకడు పైకొస్తే పైనున్న వాడికొచ్చే ముప్పేమిటి నిజానికి!? మనుషులు మనస్తత్వాలూ అసహ్య కరమైన రూపు తీసుకోకూడదు. *

జమున విజృంభణ ఆగిపోయింది. ప్రభాకరరెడ్డి పవరు గెల్చింది. జమున నాటకాల ప్రోగ్రాములు మానుకుందా? పాటి ఆడతారలు సహాయ నిరాకరణం చేశారా? ఫొటోల్లో స్నేహాలు మాత్రమే మిగిలాయి తప్పితే ఆడతారలు మగవాళ్ళ హంగామాకి లొంగిపోయారనే అనిపిస్తోంది తీరుచూస్తుంటే. సృష్ట్యాదిగా మగాళ్ళే విజయాల్ని సాధిస్తున్నారు ఆడవాళ్ళమీద. ఈ ఆడవాళ్ళుకూడా అంతే అన్నది తేలింది. జమున పాటితారలు జమునను ఏకాకినిచేసి పారేశారు. తప్పు మగవాళ్ళదా ఆడవాళ్ళదా అన్నది కాదిక్కడి ప్రశ్న. ఎవరిదైనా కావచ్చు. కాని 'ఆడది' అన్నది ఎంత విజృంభించినా ఆట్టేకాలం తట్టుకోలేదన్నది మరోసారి నిరూపింపబడింది. మగవాడిముందు మగవాడే తట్టుకోలేని ఫిలిం పరిశ్రమలో ఆడదన్నది అంతకంటె ఏం సాధించగలదు గనుక! *

కొత్త పేరూ ప్రఖ్యాతీ రావడంతోనే ఆడదానికి ముఖ్యంగా సినిమాస్త్రీకి కొత్త బద్ధకంకూడా ఆవహిస్తుంది. వుంటే షూటింగుకి వెళ్ళడం, లేదా మూడురౌండ్లు కొట్టి ముచ్చటగాపడుకోవడం మామూలు.

ఆపీ యిపీ

(11 వ పేజీ తరువాయి)

వారికి, బాగా తెలుసు. కొత్తగావచ్చిన కుర్రాళ్ళు ముందుకెళ్ళిపోతుంటే ఆత్మాభిమానంగల అస్మదాదులు చూస్తుకూచోలేరు. అభిమానులు యిది అర్థంచేసుకోవాలి అన్నారాయన.

ఈ వార్తలు మీరు బోరిండియా రేడియో మద్రాసు కేంద్రంనుంచి వింటున్నారు.

మరికొన్ని విశేషాలు.

వర్షాలు కురుస్తున్నాయి. కాని చల్లదనానికి బదులు అవికూడా వేడిగానే వుంటున్నాయి. బ్రాందీలో చిరుచేదుకు బదులు పాయసం తీపి ప్రవేశించింది. కొందరికి ప్రొద్దున్నే కాళ్ళు పీకడం వాంతులు విరేచనాలూ జరుగుతున్నట్లుగా వార్తలు. కారణం 'కల్తీమందు' జాస్తీకావడమే అంటున్నారు తనేకులు. పట్వారీకి పన్నెండేళ్ళ చిన్న చిన్న పిల్లలే 'శుశ్రూష' కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నారు. యం. జి. ఆర్. త్రాగేవాళ్ళని సుతరామూ వదలకూడదని పోలీసు అధికార్లకు గట్టిగా హెచ్చరిక చేశారు. అర్థంకాక కొంతమంది టీత్రాగడంకూడా మానుకున్నట్టు వార్తలు. హోటళ్ళకు రాము అంటున్నారు రసపిపాసగల అతివలు. ఇళ్లకు రావద్దు పక్కిళ్ళ వాళ్ళ దృష్టిలో పడిపోతున్నాం అంటున్నారు. కాగా అతివల జోలికి అబ్బాయిలూ అబ్బాయిల జోలికి అతివలూ పోవడంలేదు. ఎవరికి వారు ఎక్కడికక్కడ ఏదో ఏదో చేసుకుని కాలం గడిపేస్తున్నారు.

వార్తలు ముగించేముందు మరోసారి——

ఫిలిం పరిశ్రమలో మగాళ్ళకీ ఆడవాళ్ళకీ ఏర్పడ్డ పోరాటం ముగింపుకు వచ్చింది. జయలలిత బిడ్డను గురించి భారత ప్రభుత్వం కమీషన్ను అప్పాయింటు చేసింది. అక్కినేని నందమూరికి తోకగా వ్యవహరించడంలేదని ఖండించారు.

వార్తలు ఇంతటితో సమాప్తి.

విగ్రహాల్ని ఎలా కాపాడుకోవాలి సౌష్టవాల్ని ఎలా పరిరక్షించుకోవాలి అన్నది ఆలోచించుకోరు ఎవరూ. రాజసులోచన యింతకాలంగా ఆ సౌష్టవాన్ని అలాగే కాపాడుకుందుకు కొన్ని కారణాలు వున్నాయి. ప్రధానమైన కారణం ఆమె నాట్య ప్రదర్శనలను ఒదులుకోలేదు. నాట్యాలయం నిర్వహించింది. ఇరవైనాలుగు గంటలూ నృత్యం పేరుతో పొంకాల్ని పరిరక్షించుకుంది. పదేళ్ళుగాఅంత వ్యాయామానికి అలవాటుపడ్డ సౌష్టవాలు మరో పదేళ్ళవరకూ పల్చబడవు. మెత్తబడవు. వ్యక్తిగత జీవితాన్ని కొన్ని నియమాలతో నడుపుకుంది. ఉదయమేలేస్తుంది. వ్యాయామం చేస్తుంది. తీరికవుందిగదా అని నిద్రపోదు. పర్మిట్టు వుందిగదా అని తాగి పడుకోదు. డబ్బుందిగదా అని శరీరాన్ని అరగదీసుకోదు. తిండీ నిద్రా సుఖం పనీ అన్నీ అవసరమే ఆడదానికి. ఏది పెరిగినా మొదటి కొస్తుంది ముప్పు. ముఖ్యంగా సినిమా తారకు. ఎంతమంది రాజసులోచనలున్నారు యిప్పుడు కొత్తగా వచ్చిన వాళ్ళలో? ఒక్కరూలేరు! *

మోనాపలీకి ప్రయత్నిస్తున్న వాళ్ళు మోనాపలీకి ప్రయత్నిస్తుంటే ఉన్న స్థానాన్ని నిలబెట్టుకుందుకు కుర్రకారు ప్రయత్నిస్తోంది. శోభన్‌బాబులో బద్ధకి ప్రబలిందనిపిస్తోంది తీరుచూస్తుంటే. చిత్రాలూ కథలూ వాటి సెలక్షన్ మీద ఏ మాత్రం యింట్రెస్టు తీసుకుంటున్నట్టుకనిపించడంలేదు. కృష్ణ కుస్తీపడుతూనే వున్నాడు. మరింత శ్రద్ధలో పడ్డాడుకూడా. పద్మావతీ వారి చిత్రమూ త్రిమూర్తి వారి చిత్రమూ రేపు రానున్న పద్మాలయా చిత్రమూ కూడా అతణ్ణి తప్పకుండా పైపైన నిలుపుతాయన్నది నిస్సందేహంగా తేల్తోంది. కృష్ణ జాతకం కూడా పవర్‌ఫుల్ జాతకమే. *

భరాటాలు

(9 వ పేజీ తరువాయి)

విద్యార్థి దళాలతోనూ యువతా బలంతోనూ జనతామీద కూడా తిరుగుబాటు చేస్తానన్నారు. యువత, విద్యార్థిబలం లేనికట యిప్పుడు? తను గవర్నర్లుగానూ ప్రధానాధికారులుగానూ నిర్ణయించిన పట్వారీలనూ ముఖర్జీలనూ ఉపయోగించుకోవచ్చునుగా? అధికారాల దగ్గరకు వచ్చేటప్పటికి తన సహచరులైన ముసలివాళ్ళు కనిపిస్తారా?! అందోళనలు లేవదియ్యడానికి యువత, విద్యార్థి బలమూ కావాలా? పదవుల్ని నిర్ణయించేప్పుడేమైందట యీ ప్రగాఢ విశ్వాసం యువత మీద ? పేదవాడి కొడుకును రాజుగారికొడుకు కొడితే రాజుగారి కొడుకును దేవుడు కొడతాడు. "నీకూ బెబ్బెబ్బె! నీ అబ్బకీ బెబ్బెబ్బె" అంటున్నారిప్పుడు జనతావాళ్ళు. తప్పేముందట? సరయిన సినిమావాళ్ళ రాజకీయాల వాసన పూర్తిగా కనిపిస్తోందిప్పుడు యీ జనతా రాజకీయాల్లో!! *

అవి యివి

జయలలితమీదనేరారోపణలు: కమీషన్‌ఏర్పాటు
రామారావుకు తోక: అక్కినేని చెప్పిన జవాబు
బోరిండియా రేడియోవార్తలు: వింటున్నదిమీరు

బోరిండియా రేడియో వార్తలు.

చదువుతున్నది నేను, వింటున్నది మీరు.

తెలుగుసినిమా పరిశ్రమలో ఆడవాళ్ళకీ మగవాళ్ళకీ చెందిన వైరుధ్యాల వేడి కాస్త చల్లారింది. మగవాళ్ళందరూ కలిసి కడకు తనను బ్లాక్‌మైల్ చెయ్యబోయారనీ అనవసరంగా మీదపడే అపనిందలకు భయపడి తాను ఓటమిని అంగీకరించవలసి వచ్చిందనీ 'ప్రతిధ్వని' పత్రిక జరిపిన ఒక యింటర్వ్యూలో వెల్లడించింది శ్రీమతి జమున. శ్రీమతి జమునను సమర్థించడం ఎంత మాత్రం తన ఉద్దేశం కాదనీ, ఒకనాడు యిదే మగవాళ్ళందరూ తనపై జరిపిన కుట్ర గుర్తుకు వచ్చి దొరికిన అవకాశాన్ని పురస్కరించుకుని మగరాయుళ్ళందరికీ బుద్ధి చెప్పడం ప్రధానంగా భావించి తాను కొన్ని స్టేట్‌మెంట్లు యిచ్చాననీ అదే పత్రిక ప్రతినిధికి విశదీకరించింది కుమారి వాణిశ్రీ.

ఆడవాళ్ళయితే ఆడవాళ్లుగా వుండచ్చు. వారి వారికున్న అవకాశాల్నిబట్టి పదిమంది పది పాత్రలు ధరించవచ్చు. అంతేగాని ఉరుమురిమి బూర్ల కళాయిలో పడ్డట్టు అటు తిరిగి యిటుతిరిగి ట్రస్టు మీద కొస్తేనే నాకు చిరాకు వేసింది అన్నారు ప్రఖ్యాత నటులు శ్రీ కొంగర జగ్గయ్య పై స్టేట్‌మెంట్లను కాగడా ప్రతినిధి ఆయన దృష్టికి తేగా.

తిరుపతి దేవస్థానం కమిటీలోకి దేశంలో ఎందరో పెద్దలూ పండితులూ శాస్త్రకారులూ దానధర్మ తత్పరులూ భక్తులూ భజనపరులూ వుండగా వాణిశ్రీ బావగారు శ్రీ రాజు గార్ని మాత్రమే ఎందుకు తీసుకోవలసి వచ్చింది అన్న ఆరోపణలకూ అభియోగాలకూ ముఖ్యమంత్రి తన సమాధానాన్ని ఆమాకీ తెలియని ప్రత్యేక విలేఖరులకు అంతరంగికంగా అందించారు యిటీవల. వాణిశ్రీ తెలుగు తెర ప్రఖ్యాత నటి అనీ ఆమెకూ తన కుటుంబానికీ గల వ్యక్తిగత ప్రేమాభిమానాలు కారణంగా ఆయనను కమిటీలోకి తీసుకున్నామనడం సముచితంకాదనీ ఆయన కూడా భక్తుడేననీ భజనపరులలో అగ్రగణ్యుడనీ కాగా ఆయనకు ఆ స్థానాన్ని కల్పించడం ఉచితంగా భావించామనీ అన్నారు ముఖ్యమంత్రి.

ఫిలింపరిశ్రమలో వాణిశ్రీ ఆమెబావగారూ మాత్రమే భక్తులూ భజనపరులూ కారనీ వారికంటె భజనపరులు మరెందరో వుండగా వారికిమాత్రమే యీ గౌరవాన్ని అంటగట్టడం ఆశ్చర్యంగానే వుంటుందనీ శ్రీ శ్రీనివాసుల రెడ్డి మరో ప్రకటన చేశారు. ఫిలిం పరిశ్రమలో అసలు సిసలైన భజనపరులు ఎవరో యిదమిద్ధంగా తనకు తెలియలేదనీ అందుకుచెందిన పరిశీలన కమిటీని ఒకదాన్ని ఆంధ్రప్రభుత్వం వేయనున్నదనీ ఏది ఏమైనా యికముందు దేవస్థానాల కమిటీల్లోకి ప్రజలూ భక్తులూ ఆమోదించగల భజనపరుల్ని మాత్రమే ఎన్నిక చేస్తామనీ ఒక హామీ ప్రకటన చేశారు ముఖ్యమంత్రి.

మీరీ వార్తలు బోరిండియా రేడియో మద్రాసు కేంద్రంనుంచి వింటున్నారు.

జయలలిత ఆ మధ్య గోవావెళ్ళి బిడ్డనుకని వచ్చిందన్న పలువురినమ్మకాన్ని తీవ్రంగా ఖండించారు ఆమెకు చెందిన అంతరంగిక అభిజ్ఞులు యిటీవల ఒక ప్రత్యేక ప్రకటనలో. 'జయలలితకు వివాహమేకాలేదు. అటువంటప్పుడు బిడ్డను కనడమన్న ప్రశ్న ఏర్పడదు.' అన్నారు తమప్రకటనలో ఆ అభిజ్ఞులు. ఆమెతో తనకు కొంతమంది అక్రమంగా అంటగట్టిన అనుబంధాన్ని శ్రీ శోభన్‌బాబు త్రోసి పుచ్చారు. ఆమెకు బిడ్డపుట్టడం గురించిగాని పుట్టకపోవడం గురించిగాని ఆమెకు వివాహమైందా లేదా అన్నసమాచారం గురించిగాని తనకు సంబంధం లేదనీ తనుచెప్పగలిగినదల్లా ఆమెతో తనకు ఏనాడూ ఏ సంబంధమూ లేదన్నది మాత్రమేననీ నిష్కర్షగా స్పష్టం చేశారు శ్రీ బాబు. తనకు పుట్టినబిడ్డను తన తాలూకు బంధువుల బిడ్డగా చెప్పుకోవలసినఖర్మ తనకులేదనీ, ఒకవేళ అలా తనకు ఒక బిడ్డకలిగివున్నా ఆ పుట్టుకకు కారణమైన తండ్రి పేరు నేనుకాకపోయినా రేపైనా బయటపెట్టగలననీ ఒక ప్రముఖ పత్రిక ఆమాకీతెలియని విలేఖరికి జవాబిచ్చింది జయలలిత గతవారంలో.

అంతా అయోమయంగా కనిపిస్తున్న యీ సమస్యలో నిజమెంత వున్నదో అబద్ధమెంత వున్నదో తేల్చడం పబ్లిక్ యింటరెస్టు దృష్ట్యా అత్యంత అవసరంగా కనిపిస్తున్నదనీ యిటువంటి సమస్యలకు సమాధానాలు వెంటనే రాబట్టలేకపోతే జాతి ఒక్క అడుగుగూడా ముందుకు సాగడం సాధ్యంకాదనీ కాగా జస్టిస్ సుఖాడియా నాయకత్వాన భారత ప్రభుత్వం అతిత్వరలోనే ఒక 'వన్‌మేన్ కమీషన్'ను అప్పాయింటు చెయ్యబోతున్నదనీ యీకమీషన్ 1998 లోగా నివేదికను సమర్పిస్తుందనీ అతిలోక్ మహాసభకు హామీయిచ్చారు దేశీయాంగమంత్రి శ్రీ చరణ్‌సింగ్. ఈ జస్టిస్ సుఖాడియా కమీషన్ తన విచారణ కార్యక్రమాన్ని వెంటనే చేబడుతుందని కూడా తెలుస్తోంది. జయలలిత 1998 నాటికి నిజంగా వివాహంచేసుకుని ఒక బిడ్డనుగాని కొంతమంది బిడ్డల్నిగాని కన్నా అది యీ కమీషన్‌కు సంబంధంలేదనీ, కమీషన్ అప్పాయింట్ చెయ్యబడిన తేదీకి ఆమెకు స్వంత బిడ్డ వున్నాడా లేదా అన్నది మాత్రమే కమీషన్ ప్రోబ్ చెయ్యగల విషయమనీ స్పష్టంచేశారు జస్టిస్ సుఖాడియా.

ఈలోగా బిడ్డను వేరేచోటికి తరలించడం వగైరా అకృత్యాలు సాగేందుకు అవకాశముంటుందన్న దూరదృష్టితో భారత ప్రభుత్వం ఆమెకున్న కార్లనూ రైలు టిక్కట్లనూ రద్దుచేసి ఆమె యింటికి అరఫర్లాంగు దూరం లోపల గల బస్సురూట్లను కూడా వేరే దార్లకు మళ్ళించింది. కొన్ని ఆరోపణలకూ అపోహలకూ అవకాశమిచ్చిన శోభన్‌బాబు రైలు టిక్కట్లను కూడా రద్దుచేసింది భారత ప్రభుత్వం.



విగ్రహంబాగుంది. ఎత్తినంతవరకూ కాలూబాగుంది. చూపిస్తే యింకేదైనా బాగుంటుంది. ఆ వయస్సూ ఆ పొంగులూ అటువంటివి. కొద్దిమందికే వుంటుంది వయస్సుతో బాటు ఏపుగా ఎదిగిన యీ సొగసు. ముఖం చూస్తేమాత్రం 'నాటు' కొట్టి శివమెత్తినట్టుంది. పక్కనున్నవి పొలాలుగనుక అందుబాటులో ఉండి వుండచ్చు తాజాసరుకేదో. కళాక్షేత్రవారి 'పగడాలపడవ' లో చూస్తారు యీ విజయలలితను ప్రేక్షకులు!

ఈ వార్తలు మీరు బోరిండియా రేడియో మద్రాసు కేంద్రం నుంచి వింటున్నారు.

హనుమంతుడిలాటి అక్కినేని లోగడ తను పెంచుకున్న వీరవిక్రమ విశ్వరూపాన్ని పూర్తిగా మరచిపోయి రాను రాను నందమూరికి తోకగా తయారౌతున్నాడన్న అభిమానుల బాధకు తీవ్రమైన జవాబిచ్చారు యీమధ్య నందమూరి. నాకు తోకగా నా సోదరుడు తయారవవలసిన ఖర్మ ఆయనకులేదు. నిజానికి ఆయనకున్నంత తోక నాకు లేనేలేదు. నాసోదరుడికి ప్రేమ వచ్చినాఅంతే, ఆగ్రహం వచ్చినా అంతే. అలా కనిపిస్తూ వుంటారు. అంతే తప్ప ఆయనకంటూ ప్రత్యేకించిన నాకివ్వగలిగిన పెద్దతోకేదీలేదు, అన్నారాయన కొత్తగావచ్చిన 'కత్తీతార' వారపత్రికలో ఒక యింటర్వ్యూకి సమాధానంగా. శ్రీ అక్కినేని తనపై ఏర్పడుతున్న అపోహలకు జవాబుగా ఇలా అన్నారు. 'ఒకరికి తోకగా తయారుకావలసిన అవసరం నాకు లేదు. నాతోక నాకుంది. రాగా పోగా అవసరాన్నిబట్టి రాజునై సింహాసనంమీద కూర్చుంటాను. పరిస్థితి అడ్డంతిరుగుతోందన్న సమయం సమీపిస్తే బంటుగా మారి కార్యసాధన చేసుకుంటాను. ఇప్పుడు నేనూ నా సోదరుడూ ఒకటి. అవసరమైతే నేనొక్కణ్ణే ఒకటి. రాజకీయాలు రాజకీయవేత్తల సొత్తేకాదు. మాసినిమా

(తరువాయి 10 వ పేజీలో)

సిసింద్రులు

తారలు: పెళ్ళిళ్ళు: ప్రకటనలు

(తారల పెళ్ళిళ్ళు ప్రకటనలూ ఖండనలూ సవరణలూ ఎన్నోవింటున్నాం యిటీవల. ఏదినిజమో ఏది అబద్ధమో తేలడంలేదు. ఎవరూ నిజంచెప్పడంలేదు. అబద్ధమూ చెప్పడంలేదు. అంతా అదో రకం లోపల్లోపలి స్వయంపాకం. అందుకేతారలు తమపెళ్ళిళ్ళగురించి అంతరాంతరాల్లో ఎలా ఫీలవుతారో వారి వారి అభిప్రాయాల్ని 'స్వగతాలు' గా యిక్కడే ప్రకటిస్తున్నాం. ఎవరికైనా దెబ్బతగిలితే కాస్తంత నవ్వుకుంటే సరిపోతుంది.

—ఎడిటర్)

మంజుల

నాకు విజయకుమార్‌తో పెళ్ళయిపోయింది. ముగ్గురు నలుగురు పిల్లలున్న విజయకుమార్‌తో పెళ్ళేమిటినాకు? నాకు విజయకుమార్‌తో పెళ్ళికాలేదు. విజయకుమార్‌కు నాతో అయిందా?! అదీతెలియడంలేదు. జరిగింది పెళ్ళా....సినిమాసీనా! అర్థం కావడంలేదునాకు. నేనెవరికీచెప్పలేదు నాకు పెళ్ళయిందని. నేను చెబుతుండగా ఎవరూ వినలేదుకూడా. నాకు పెళ్ళికాలేదు.... అయిందంటారా.... అనుకోండి. రాసుకోండి. నిజంచెబుతున్నాను. నాకుపెళ్ళయింది. లేదు.... లేదు. కాలేదు!

ప్రమీల

నాకు పెళ్ళయింది. నా పెళ్ళితో మీకేం పని? అయిందనుకోండి. కాలేదనుకోండి. కాకపోవడమే మెరుగు. నేను కాలేదనే అనుకుంటాను. పెళ్ళి అన్నది స్వీట్‌గా వుంటుందనుకున్నాను. అయితే నాకునచ్చినంత స్వీట్‌గాలేదు నా పెళ్ళి. అందుకే అంటున్నాను స్వీటైనపెళ్ళే పెళ్ళని. అది ఎప్పుడు అన్నది యిప్పుడు చెప్పలేను. పిల్లలు పుట్టినా మా అక్కవుంది తన బిడ్డగా సాక్కుందుకు. నా పెళ్ళికడ్డమేమిటప్పుడింక? నాకు పెళ్ళి అయింది. శుభలేఖేగా అడ్డం? అది ఎవరు ప్రింటుచేశారు? ఆశ్చర్యంగా వుంది! అవసరమైనప్పుడు నేను చేయించలేదనడానికి తగినన్ని అధారాలున్నాయి. నేను చేయించలేదు. చేసుకోలేదు!

జయసుధ

ఇప్పుడేమంత అవసరం వచ్చిందిగనక! కళ్యాణమొచ్చినా కక్కొచ్చినా ఆగదు. జరిగే రోజుకి జరుగుతుంది. అర్జంటుగా కావాలన్న కోరికలేదు. నిద్రపోవడానికే తీరుబడిలేదు. పెళ్ళెందుకింక? పెళ్ళిచేసుకునేరోజొస్తే యీ శ్రమంతా మరచిపోయి అప్పుడు హాయిగా నిద్రపోతాను. అమ్మయ్య అని తేలిగ్గాపోతాను బాత్‌రూముకి. ఎందుకొచ్చినపెళ్ళి యింతపనుండగా?!

జయచిత్ర

మొన్నచదువుకుంటున్నాను. చదువుకుంటూనే సినిమాల్లో చేరాను. సినిమాల్లో చేరానుగనుకనే అందరూ అడుగుతున్నారు పెళ్ళెప్పుడని?! చదువుకునే నాకంటె పెద్దపిల్లల్నెందర్నీ ఎందుకడగరు? అసలు పెళ్ళెందుకుట! బిడ్డలకోసమే గదా— బిడ్డలు పెళ్ళిచేసుకోకపోతే పుట్టరా? పెళ్ళి చేసుకుంటేనే పుడతారా? ఏమిటో అంతా అందరిదీ అదోరకం చాదస్తం. నిజానికి నాకు పెళ్ళి అవసరంలేదు. అవసరమనిపించినప్పుడు చేసుకుంటాను. హాయిగా సుఖంగా బ్రతికేసేవాళ్ళని చూస్తే అదో రకం యీర్ష్య యీ జనానికి. తాము అనుభవిస్తున్న పెళ్ళిహింస అందరికీ రావాలని వీళ్ళ ఏడుపు! ఛీ పొండి! నేనుచేసుకోను. రాసుకోండి!

జయప్రద

ఛీ పెళ్ళా అదేం ప్రశ్న పాడు ప్రశ్న! ఒకవేళ చేసుకుంటే నేను చేసుకుంటానేమిటి యిష్టమైతే నాన్నగారు చేస్తారు తప్ప! అదీగాక మా అమ్మగార్లేరు. ఆవిడ లేకుండా నేనెలా చేసుకుంటాను పెళ్ళి? ఆవిడ చూడద్దూ! ఈ జన్మకింక ఆవిడ రాదు. పెళ్ళి పేరెత్తకండి. అమ్మ జ్ఞాపకం వస్తుంది. మూడ్ పాడౌతుంది. షూటింగ్ చెడిపోతుంది!

మీనాకుమారి

ఎప్పుడో అయిపోయింది. సినిమాల్లోకి చేర్పేసి ఆయనెళ్ళిపోయారు. ఇంకో పెళ్ళెందుకు సుఖంగా కాపురం చేసుకుంటుండగా?

కృష్ణకుమారి

పెళ్ళి అనేది పెళ్ళికాదు చాలామందికి. గత్యంతరం లేని అదోరకం చావు అది. నేను సుఖపడే పెళ్ళి ఆశించాను. ఇదే పెళ్ళి అనుకుని బ్రతకమన్నాడు నన్ను భగవంతుడు. పెళ్ళయిన వాళ్ళెందరో నాలాగే బ్రతుకుతున్నారు. పెళ్ళికానంత వరకూ ఎందరో హాయిగా సుఖపడుతున్నారు. పెళ్ళి అన్నది ఆడదానికి ఒక జైలు. వచ్చే జన్మకి ఆపేరైనా ఎత్తను. అసలు ఆడదాన్నయే పుట్టను! పిల్లలొద్దు అనుకున్నాను ఎప్పుడూ. తర్వాత పెళ్ళి వద్దు అనుకున్నాను. పెళ్ళి కాకపోయినా పెళ్ళికి మించిన గుదిబండనైపోయాను మరొకడికి!



కలకల్లాడే నవ్వు సగంసెక్సు ఆడపిల్లకు. తక్కినదంతా ఆ తర్వాతనే. మంజుల నవ్వులో నటన కనపడదు. నిజజీవితంలోకూడా యిలా యింత అకల్మషంగా నవ్వగలతార యీమె ఒక్కతె మాత్రమే అంటే అతిశయోక్తికాదు. కొంతమందినవ్వు మరీ ఎద్దుపేడేసి ముద్దుముడుచుకున్నట్టు కృత్రిమంగా వుంటుంది. పద్మజావారి 'చిరంజీవి రాంబాబు' లో చూస్తారు ప్రేక్షకులు యీ అందాల పలువరసను!

స్పెషల్ న్యూస్

తొడల సుందరి జ్యోతిలక్ష్మికి ఘనసన్మానం

జూన్ 31 న ప్రఖ్యాత నటి జ్యోతిలక్ష్మికి ఘనసన్మానం జరిపారు పాలకొల్లు రసిక రంజనివారు.

జ్యోతిలక్ష్మి జఠ్కల్నిగురించీ తొడల బరువుల్ని గురించీ ముందు వెనుకల ఝూడింపుల్ని గురించీ పెదవి పదిలంగా కొరుక్కునే రసికతను గురించీ పలువురు వక్తలు ప్రశంసించారు.

సభకు జ్యోతిలక్ష్మి నిండుగా పట్టు చీరా పట్టుబ్లౌజు కట్టుకుని కుంకుడుకాయంత కుంకం బొట్టు పెట్టుకుని వచ్చేసరికి హాలంతా అల్లరితోనిండిపోయింది 'యీమె జ్యోతిలక్ష్మికాదు' అంటూ. సభాధ్యక్షులు స్థానిక మున్సిపాల్టీ ఆయన గట్టిగా అరిచి సభను రెండుసార్లు అదుపులో పెట్టారు. 'మా జ్యోతిలక్ష్మికి యీ దుర్బుద్ధిలేదు' అంటూ గట్టిగానే అరిచాడుఒక యువకుడు. 'చక్కగా చీర కట్టుకోవడం దుర్బుద్ధా?' అంటూ తనూ లేచి మరింత గట్టిగా అరిచింది ఓ నలభైయ్యేళ్ళ మహిళ చంకలో వున్న బిడ్డను అమాంతం కిందకుదేసి! 'మీరు సంతోషిస్తున్నారు అనిదా కట్టుకొంటిని. ఒద్దంటే విప్పుతాను. అంది సభ హర్షధ్వానాల మధ్య వినయ వినమిత వదనంతో జ్యోతిలక్ష్మి. సభ కాస్త చల్లబడింది.

స్థానికంగా వున్న క్లబ్బుకు చెందిన సుదతీమణి ఒకామెచేసిన ప్రసంగం సభను ఆకట్టుకుంది. "తొడలు అందరికీ వుంటాయి. కాని అవి కొందర్నే రాణింపుకు తెస్తాయి. నిజం చెబుతున్నాను. నాకూ వున్నాయి అలాటివి ఎప్పుడూ చూపలేదు గాని. కాని కొన్ని తొడలే లాభాలు బాగా తెస్తాయన్నది జ్యోతిలక్ష్మి వైభవాన్ని చూసిన తర్వాత గుర్తించాను" అందామె.

స్థానిక ప్రముఖులు శ్రీ విశ్వనాథం గారు ప్రసంగిస్తూ మహిళా మణులకు తొడలుండగానే చాలదనీ వాటికో అంతస్తును ఆపాదించుకునే తెలివికూడా వుండాలనీ, మరీ మొగుడి ఆయాసానికి మొగుణ్ణి ఒడిలేసి అవి తుంగచాపలా కదలకుండా పడుకుండుకు అలవాటు పడిపోతున్నాయనీ యీ పరిణామ దశలో జ్యోతిలక్ష్మి తెర

(తరువాయి 10 వ పేజీలో)

సమీక్ష

అవసరానికి పనిపిల్ల ఎంత పనికొస్తుందో ఎంత సుఖమిస్తుందో ఈరంకిశర్మ తెరమీద చాటి చెప్పిన ఎత్తుపల్లాల కళాఖండం 'చిలకమ్మ చెప్పింది'

అవసరం అర్జంటుగా మీద పడ్డప్పుడు పర్వీన్‌బాబీ అయినా ఒకటే పనిమనిషి అయినా ఒకటే అని పదే పదిసార్లు చెప్పింది కాగడా. వయస్సులోవున్న పని పిల్ల ఒంపు సొంపులు చూపిస్తూ అవస రానికి పనికొస్తే వాడుకోని వాళ్ళుండరు గాని వాళ్ళంతా "ఛా మరీ యింత చీప్ చేస్తేమిటి" అనడం కూడా కద్దు. ఎవరు ఒప్పుకున్నా ఎవరు ఒప్పుకోకపోయినా కాగడా సిద్ధాంతాన్ని తూచా తప్పకుండా అమలు జరిపి ఓ సినిమా తీసిపారేశాడు బాలచందర్! అయితే ఆయన పర్యవేక్ష కుడు మాత్రమే యీ పనిమనిషి పడక సొగసుల కథకు. అసలు దర్శకుడు ఈ రంకి శర్మ. పసందైన పనిమనుషుల శృంగారం మీద యీయనకు ప్రగాఢమైన విశ్వాసంవుంది అనడానికి యీచిలకమ్మ చెప్పింది పెద్ద నిదర్శనం.

దురదృష్ట వశాత్తూ దరిద్రంవల్ల పని పిల్లగా వచ్చినా ఆమెకు మాత్రం వుండవూ ఏవో కొన్నికోరికలూ ఆశలూ? సబ్బు బిళ్ళ కావాలనీ పౌడరు డబ్బా అవసరమనీ ఆమె అనుకుంటేచాలు, జీతంగా పదో పదిహేనో పెళ్లాం ముట్టచెబుతుంటే ఆ తర్వాత నెలకో వందరూపాయలు చాటు మాటుగా మొగుడు ముట్టచెబుతూ వుం టాడు. 'చిలకమ్మ చెప్పింది'లో పడుచు పిల్ల శ్రీ ప్రియకూడా అలాగే ఆశలు పెంచుకుంటూ ఓ కొంపలో పనికి ఒప్పు కుంటుంది. ఆ యింట్లో అక్కా తమ్ముడూ మాత్రమే మెంబర్లు. అక్క డాన్స ..రు. చాద స్తంకాస్తా అహం మరి కాస్తా జతపడ్డ సుందరి. తమ్ముడు లక్ష్మీ కాంత్. అక్క సంగీత. ఆ యింట్లో ఒక అమాయకపు సర్వెంట్ నారాయణ రావు. సాటి పనిమనిషి శ్రీ ప్రియను అమాయకంగా 'హృదయపూర్వకంగా' ప్రేమిస్తాడు. పువ్వులు తెచ్చి యిస్తూ వుంటాడు. గుండెల మీద ఆమె పేరు పచ్చబొట్టు పొడిపించుకుంటాడు. ఓ రోజున వాటేసుకుంటాడుకూడా. శ్రీ ప్రియకు కావలసింది యిలాటి వాడుకాడు. జోగీజోగీ రాసుకుంటే అన్నట్టు వీడి దగ్గరేముంది గనుక! శ్రీ ప్రియకన్ను లక్ష్మీకాంత్ మీద వుంటుంది. వెన ప్పుడో ఏచిలకో జోశ్యంకూడా చెప్పింది తను పెద్దింటి డబ్బున్న కుర్రాణ్ని పెళ్లాడు తుందని! లక్ష్మీకాంత్‌కు మాత్రం కళ్ళు లేవూ వయస్సులోవున్న పనిపిల్లకు ఎం తెంత లావులూ ఎత్తులూ వున్నాయో చూడ్డానికి? కాగా అతడి చూపూ ఏకీభ విస్తుంది. అక్క సంగీత యింట్లో లేనప్పుడు అమాంతం మీదకు లాక్కుని గట్టిగా వాటేసుకుని ముఖానికి ముఖం పెట్టి చిత్రికపట్టినట్టూ రాసేస్తూ గొడ్ల కొట్టాయిలోకి లాక్కుపోతాడు. ఏం చేశాడో ఎంతచేశాడో ఆమె నవ్వులూ మూలుగులూ తీపి తోపి చప్పుళ్ళూ ధ్వనులూ బట్టి ప్రేక్షకుడు సులువుగానే వూహించుకోవచ్చు. పిల్ల యెత్తరగా బొద్దుగా వుంటుంది. చేతులకు సరిపడ్డం తంత ముచ్చటగా పెంచుకుంది ముందులు. అంతా అయిపోయాక ఆమె హుక్స్ పెట్టు కోవడం, జారిపోయిన లంగా పైకి లాక్కుని చీరకట్టుకోవడం, అతడు లుంగీ పైకి లాక్కోపడం యివన్నిటితో బాటు ఆ రసవద్ఘట్టాన్ని సర్వెంటు నారాయణ రావు చూడ్డం,అన్నీ తిమ్మిరిగా తమాషాగా జరిగిపోతాయి.

పడుచు పనిపిల్ల దొరికితే అందు బాటులో వుంటుంది గనుక అవసరానికి వాడుకుంటాడే గాని ఏ పెద్దింటి పిల్లాడు పెళ్ళిదాకా వెళ్ళగలడు గనుక? అదే జరిగిందిందులో. పడుకున్నాడు గనుక పెళ్ళాడతాడనుకుంటుంది! ముచ్చటగా మీదపడి ముమ్మరంగా నలిపేశాడు గనుక అది తప్పకుండా పెళ్లాడే లక్షణమే అను కుంటుంది! ఆ తర్వాత నెల్లాళ్ళకు అసల్ది జరిగిపోయిన అందరాడాళ్ళలాగే ఆవురు మని కక్కుకుంటుంది! 'నాపేరు చెప్పినా నేనొప్పుకోను. అక్క నమ్మదు. జాగ్రత్త' అంటాడు లక్ష్మీకాంత్ అందరు మగాళ్ళ లాగే అతిసహజంగా. పైగా సర్వెంట్ నారాయణరావు ఒకప్పుడు ఆమె మీద పడడం తను చూడనే చూశాడు గనుక యీ నేరం అతడిమీద పారెయ్యమని సలహా యిస్తాడు. తన పనిపిల్లకు కడు పొచ్చిందన్న సత్యాన్ని పసిగట్టిన అక్క సంగీత సర్వెంటు కుర్రాణ్ణి సందేహించక పోగా, ఎదురింట్లో వుంటున్న తమ్ముడి స్నేహితుడు రజనీకాంత్‌ను అనుమా నిస్తుంది. సంగీత తొలినుంచీ రజనీ కాంత్ ప్రవర్తనను అసహ్యించుకుంటూనే ద్వేషిస్తూనే లోపల్లోపల ఎందుకో ప్రేమిస్తూ వుంటుంది. గుణం ఎలాటి దైనా కుర్రాడు బాగున్నాడు గనుక కావచ్చు! రజనీకాంత్ పనిపిల్లను పని గట్టుకుని అనుభవించేసి కడుపు తెచ్చే శాడన్న విషయం బయటపడ్డాక ఆమె మరింతగా ప్రేమిస్తూ వుంటుంది మనస్సు లోనే. అతడి మగతనానికి నిదర్శనం నెల తిరక్కుండానే పనిపిల్లకు కడుపొచ్చె య్యడంగా భావించి వుండచ్చు!

పనిపిల్లకు కడుపు పెద్దదైన కొద్దీ సంగీతకు ప్రేమ పెరిగిపోతూ వుంటుంది అతగాడి మీద. చించి పారేసిన అతడి ఫొటోని కేలండర్ వెనక అంటించుకుని ఆరాధిస్తూ వుంటుంది. పెద్దపెద్ద ఎత్తులతో మరీ పెద్దదైన చక్కటిసీటుతో వెండి పళ్ళెమంత ముచ్చటైన ముఖంతో మంచం మీద వెల్లగిత్తలా పడుకునీ, పక్కకు తిరిగి పడుకోవడంలో ఆ రెండూ మరింత పెద్దవిచేసి మనమీద పారేసీ తను అవస్థ పడుతూ మనల్ని మరింత అవస్థకు గురి చేస్తుంది!

అసలు ఆ పనిపిల్ల శ్రీప్రియకు కడు పెవరు చేశారన్నది ఖచ్చితంగా తేలి పోయాక వెళ్ళిపోతున్న రజనీకాంత్‌తో కలిసి తనూ వెళ్ళిపోతుంది పెట్టె సర్దుకుని సంగీత. తప్పు ఒప్పుకుని భార్యగా స్వీక రించడానికి వచ్చిన లక్ష్మీకాంత్‌ను తిరస్క రించి, పుట్టిన బిడ్డతో సర్వెంటు నారాయణ రావుతో పుట్టింటికి వెళ్ళిపోతుంది శ్రీప్రియ. ప్రేమలేని డబ్బున్నవాడికంటె మనసున్న సర్వెంటు మెరుగన్నది యిందులోని సందేశం!

సంగీత శ్రీప్రియ ఒంగోలు గిత్తల్లా పెళపెళ్లాడారు ఆద్యంతమూ. ఒళ్ళు బ్రహ్మాండంగావుంది గనుక నటన ఓ మాదిరిగావున్నా ఫరవాలేదని తృప్తిపడ వచ్చు ప్రేక్షకులు. నటుల్లో అగ్రతాంబూ లం రజనీకాంత్‌ది. వాయిస్ మాత్రం వల్లం నరసింహారావుదట! సర్వెంటు పాత్రలో నారాయణరావు కడుచక్కగా రాణించారు. లక్ష్మీకాంత్ కూడా బాగా చేశాడు.

ఈ చిత్రంలో ఒక ముసలి పాత్రను మరచిపోలేం. ఈ పాత్రధారి పి. ఎల్. నారాయణ. వయస్సు గడిచిపోయినా ఆడా మగల కలయికలకు చెందిన వార్త లంటే చెవికోసుకుంటూ వుంటాడు. ప్రతి పాత్రనూ కలిసి 'కలయికల' సత్యా సత్యాల్ని ఎంక్వైరీ చేస్తూ వుంటాడు. 'శోభనం' అంటే మహాయిష్టం. అది జరి పినవాణ్నిగాని జరిపించుకున్నదాన్నిగాని ఎంతో మెచ్చుకుంటూ వుంటాడు. అడు గడుగునా నవ్వుల్లో ముంచేస్తాడు ప్రేక్ష కుల్ని. వెనక రాజమండ్రీలో ఒకాయన వుండేవాడు. సరిగ్గా యిదే మనస్తత్వం. యిదే వయసు. ఇసుక [illegible]



అతడు రావుగోపాలరావు. రాజకీయాలు తెలిసిన వాడు. ఆంధ్రా యాజిటీషన్ కార్యకర్తగా ఫిలిం పరిశ్రమను భయపెట్టి ముందుకొచ్చి ప్రతిభ నిరూపించు కున్నవాడు. గత్యంతరంలేని పరిస్థితేదో వచ్చి వుంటుంది కె. విజయ కాళ్ళు పట్టుకున్నాడు. సమయం తప్పివస్తేకాళ్ళూ కార్యసాధన తర్వాత వాటిమొదళ్ళూ పట్టుకుని ఓ వూపు వూపెయ్యడం పెద్దరాజకీయజ్ఞత యీరోజుల్లో. మోకాళ్ళ క్రిందనుంచి పొడుగైన ఆ మొదళ్ళవరకూ ఆ చేతులు ఎప్పుడెలా పాకుతా యన్నది 'మల్లెపూవు'లో తెలుస్తుంది ప్రేక్షకులకు!

కాళ్ళు విరగ్గొట్టి కోళ్ళుగా అమర్చబడ్డ కొత్తరకం

మంచం మారుతీ వారి చిత్రం 'జీవనతీరాలు'

రెండు రూపాయలిచ్చి ఓ పిల్లను తెచ్చి యింట్లోపెట్టి బజార్లోకిపోయి అర్ధరూపా యిచ్చి మరో కుర్రాణ్ని పట్టుకొచ్చి యిద్దర్నీ పడుకోబెట్టి హాయిగా చూస్తూ కూర్చుని తెగ ఆనందిస్తూ వుండేవాడు! మొత్తం మీద చిలకమ్మ చెప్పిందిలో మార్కులన్నీ పి. ఎల్. నారాయణకు పారేసినా తప్పులేదు!

పనిపిల్లల పడకల కథలూ ముసలి వాళ్ళ వాంఛల ప్రహసనాలూ కడుచక్కగా తెలిసిన దర్శకుడు ఈరంకిశర్మ అభినంద నీయుడు!!!

* * *

కాళ్ళు విరగ్గొట్టి మంచానికి కోళ్ళుగా పెట్టగలరు తెలుగు నిర్మాతలు. ఎంత చక్కటి ఉదాత్తమైన కథకైనా ఉప్పు తక్కువో కారంఎక్కువో వేసేసి తెలుగు తనపు క్రూడాయిల్ తాలింపు తగిలించ గలరు. లోగడ హిందీలో వచ్చిన ఉదాత్తమైన 'ధూల్‌కాఫూల్' కథకు అనేక మార్పులూ చేర్పులూ చేసుకున్నారు 'జీవన తీరాలు' లో నిర్మాతలు. దీపకు అర్థంలేనిఒళ్ళొచ్చినట్టుగా,సూర్యకాంతానికి కడవంత బొజ్జ వచ్చినట్టుగా కందదుంపకు పిలకలొచ్చినట్టుగా తయారైందిమార్పులూ చేర్పులుతో కూడిన యీకథ.

అబ్బాయీ అమ్మాయీ ప్రేమించుకుం టారు. అబ్బాయి కడుపు దాకా కథ నడిపి వాన్న కిచ్చిన ప్రామిస్ కారణంగా మరో పిల్లకి పుస్తి కడతాడు. మోసపోయిన అమ్మాయి పుట్టినబిడ్డను తీసుకుని మళ్ళీ ఆతగాడి యింటికి వెడుతుంది. అతడు తిరస్కరిస్తాడు. అమ్మాయి బిడ్డను ఒక నట్టడవి లాటి ప్రాంతంలో ఒదిలేవి కాస్సేపు ఏడిచి మనకు ఏడుపు రాకుండావే 'బ్రతుకు తెరువు' వెతుక్కుంటూపోతుంది! ఆ అనాథ పసిబిడ్డను ఒక రౌడీ చేరదీపి పెంచుకుంటాడు. మోసపోయిన అమ్మాయికి ఒక లాయరుగారు ఆశ్రయ మిచ్చి చివరకు "నీకూ నీవారులేరు నాకూ నా వారు లేరు" అంటూ పుస్తి కట్టేస్తాడు. మోసగించిన హీరోకి ఒక మగబిడ్డ పుడతాడు. పదేళ్ళు వస్తాయి. రౌడీ దగ్గర పెరుగుతున్న బిడ్డా ఎదుగుతాడు. యిద్దరు పిల్లలూ ఒకే స్కూల్లో చేరతారు. చాలా స్నేహంగా వుంటారు. ఒక యాక్సిడెంటులో హీరోగారి కుర్రాడు చనిపోతాడు. దొంగతనం చేశాడన్న అక్రమ ఆరోపణ మీద రౌడీదగ్గర పెరుగుతున్న కుర్రాడు కోర్టు పాలౌతాడు. అప్పటికి ఆ కుర్రాడు నీ కొడుకే అని చెబుతుంది కథ కథానాయకికి. పబ్లిక్ ప్రాసిక్యూటరైన హీరోను హీరోయిను కోర్టులో నిలేపి రుజూ చేస్తుంది ఆ కుర్రాడు "మనిద్దరికీ పుట్టినవాడే"ననీ. సొంత కొడుకు చనిపోగా హీరోగారి పెళ్లాం ఆ కుర్రాణ్ని యింటికి తీసుకు రమ్మంటుంది. "నీ యింటికి తెచ్చేసుకో నీకొడుకుని" అంటాడు కథానాయకిని లాయరు హజ్బెండ్? కుర్రాడికోసం రౌడీ దగ్గరకు అటు తల్లీ వెడుతుంది. ఇటు కన్నవాడూ వెడతాడు. చివరికి కుర్రాడు సెంటిమెంటు అడ్డుపడగా రౌడీదగ్గరే వుండిపోతాడు. కన్నతల్లీ కొత్తగా పెళ్లాడిన లాయరూ కారు దగ్గరే నిలబడిపోతారు చేసేదిలేక! ఇదీ కథ.

ఈ కథను హిందీ చిత్రంలో అతి చక్కగా ఉదాత్తంగా పవిత్రంగా మల చారు హిందీ నిర్మాతలు. మన్‌మోహన్ కృష్ణ నటించిన సుతిమెత్తని పాత్రకు రౌడీ రంగు పులిమి శివాజీ విగ్రహానికి ఒక ప్రత్యేకతను ఆపాదించారు తెలుగు నిర్మాతలు. అశోక్ కుమార్ అద్వితీయంగా నిర్వహించిన పాత్రకు శ్రీ జగ్గయ్య సరిగ్గా సరిపోయినా, మోసపోయిన కథానాయకిని పెళ్ళాడడానికి నిర్ణయించుకున్న సన్నివేశంలో హుందాగా ఉదాత్తంగా కూర్చున్న కుర్చీలోనే కూర్చుని మాట్లాడి వుంటే బాగుండేది. డైలాగ్ చెప్పడం కోసం తెలుగుఫక్కీలో వెనక వెనక్కి మీదమీదకు రావలసిన పనిలేదు. ఇది పాత్రధారిలో లోపంకాబోదు. తెలుగు నిర్మాతల మనస్తత్వం మహిమమాత్రమే! హీరోగా కృష్ణంరాజు పాత్రలో మోసం కనిపిస్తుంది. హిందీ చిత్రంలో అది కనిపించదు. హీరో హీరోయిన్ల 'కలయిక' యాక్సిడెంటల్‌గా జరుగుతుందే తప్ప హీరో పనిగట్టుకుని "అందుకోసమే" అన్నట్టు ఓ కుటీరంలోకి లాక్కుపోడు!

హిందీ చిత్రం కథానాయకి మాలా సిన్హా ఉద్రేకంలో శీలాన్ని పోగొట్టుకున్నా అడుగడుగునా సింపతీ సాధించుకోగలిగింది. అసాధారణమైన సెక్సుతో ఆకట్టుకోగలిగింది. తెలుగు చిత్రంలో వాణిశ్రీమీద యీ రెండూ కూడా రాబట్టలేకపోయారు. వాణిశ్రీ ఏడుస్తుంటే మనకి చిరాకు కలుగుతుందే తప్ప అయ్యో పాపం అనిపించదు. చూద్దామంటే విగ్రహంలో కూడా ఏమీలేదు చీరా బ్లౌజూ తప్పితే. ఈ ప్రధాన పాత్ర కొంత దెబ్బ తీసింది చిత్రాన్ని. రౌడీగా శివాజీ తమిళ నాటక వాచక వైభవాన్ని 'అతి' నీ గొప్పగా నిరూపించారు! ఉన్నంతలో హీరో భార్యగా జయసుధ, ఆమె తండ్రిగా రావుగోపాలరావు కాస్త 'కళ' కట్టించారు. "కన్నబిడ్డను అనాథను చేసిన ఫలితమేమో మనబిడ్డ పోయాడు, ఇప్పుడైనా మునిగిందిలేదు, ఆ బిడ్డను తీసుకురండి" అంటూ జయసుధ ఆక్రోశించిన సన్నివేశం కథానాయకిమీద సింపతీని మరింత తినేసింది. జయసుధను హీరోయిన్ను చేసింది!

'ధూల్‌కాఫూల్' చూసినవాళ్ళు యీ పాటల్ని భరించలేరు. మాటలు కూడా పవిత్రతను పండించలేకపోయాయి సమాజానికి "సందేశమివ్వడం తప్ప." మొత్తం మీద యిందులో కథ వుందిగాని దానికి హృదయం లేదు. చిత్రీకరణ వైభవం వుందిగాని దానికి 'కథా జీవం' అబ్బలేదు. 'ధూల్‌కాఫూల్'ను మరచిపోగలిగి యీ చిత్రాన్ని చూడగలిగితే దర్శకుడు జి. సి. శేఖర్‌ను యీ తొలిప్రయత్నంలో మెచ్చుకోకుండా వుండలేము.



పెరగ్గా పెరగ్గా పండీ మెత్తబడిపోవడం సృష్టి సహజం. కొందరాడవాళ్ళు సృష్టికీ సృష్టికర్తకూ నిఖార్సైన సంగనామాలు పెట్టేస్తున్నారిప్పుడు. 'శాంతి నివాసం' రోజుల్లో ఒకరకం ఆకర్షణలు కులిగిన యీపొంగులు యిప్పుడు మరోరకం ఆకర్షణలు కులుకుతున్నాయి. "సత్యాన్ని" మరింత సన్నిహితంగా మన కళ్ళముందు పారేసిందిక్కడ రాజసులోచన. ఇంతింత ఎత్తులూ అంతంత వెడల్పులూ బలంగా ఎదిగిన ఆ బుగ్గలూ వెల్లగిత్తలా పడుకుని కన్ను కొడితే పక్కనొక ఫుల్‌బాటిల్ జతపడితే సర్వం సహా సామ్రాజ్యానికి గుడ్‌బై కొట్టేసి 'మోక్ష' మార్గంలో మునిగిపోక తప్పదెవడైనా. కరుణామయుడులోనిది యీ పోజు!

త్వరలోనే విజయచంద్రు అంతర్జాతీయనటుడు

తెలుగులో ఒకటి రెండు చిత్రాల్లో హీరోగా కనబడి అతి త్వరలోనే కను మరుగైపోయిన విజయచంద్రు వున్నట్టుండి యీ అక్టోబరు నెలలోగా అంతర్జాతీయ నటుడు కాబోతున్నాడేంటే కాస్త ఆశ్చర్యంగానే వుంటుంది మరి! 'రారాజు క్రీస్తు'గా ఒకనాడు ప్రారంభమై నేడు 'కరుణా మయుడు'గా రూపొందుతున్న వర్ణచిత్రంలో జీసస్ క్రీస్తుగా విజయచంద్రు నటించారు. క్రీస్తుపాత్రలో సరిగ్గా సరిపోయిందా విగ్రహం. అందుకు తగ్గట్టు సౌమ్యతా మాటలో మెత్తదనం గొంతులో ఆత్మీయతా ఎంతో తోడ్పడ్డాయి. పదిరీళ్ళు పూర్తయిన యీ చిత్రాన్ని యిటీవల ఆయన పత్రికలవారికి చూపించారు. పలువురూ నిస్సంకోచంగా ప్రశంసించారు. మహా భారతంలో ఎన్ని పాత్రలుంటాయో ఎన్ని రాజకీయాలుంటాయో అన్నీ యీ క్రీస్తు కథలోనూ వున్నాయి. నాగబూషణం కొమ్మినేని జగ్గారావు ధూళిపాళ ముక్కామల కాంతారావు వగైరానటులూ రాజసులోచన వెన్నీరాడై నిర్మల జయమాలిని వంటి నటీమణులూ ఎందరో వున్నారిందులో. ముఖ్యంగా సీజర్ రాజప్రతినిధిగా, క్రీస్తుకు క్రూసిఫికేషన్ శిక్ష విధిస్తున్న ఘటంలో శ్రీజగ్గయ్య నటనగాని వాచకం ధోరణిగాని కనుముక్కు తీరుగాని తెలుగు చిత్ర పరిశ్రమలో యింతవరకూ ఎవరినుంచీ చూడలేదు మనం, ఒకప్పుడెప్పుడో సొరాబ్ మోడీ నుంచీ చంద్రమోహన్ నుంచీ తప్పితే. 'కరుణా మయుడు' అక్టోబరులోగా భారతదేశంతో చాటు విదేశాలన్నిటిలోనూ విడుదలౌతోంది!



ఆకలి లేనివాడికికూడా ఆశపుట్టిస్తాయి కొన్ని పదార్థాలు. ఆశలుడిగినవాళ్ళనికూడా ఆక్రమించి రెచ్చగొడతాయి కొన్ని సొగసులు. సృష్టిలోని సకల రుచులూ కలగలిపి వడ్డించిన విస్తరిలావుందిక్కడ విజయలలితలో వృద్ధిచెందిన ఆడతనం. ఎంత నాజూకైన పరుపుపైనా నాలుగురోజులాగదీపడుచు పడుకుందు కిష్టపడితే. హరనాథ్ హీరోగా నటిస్తున్న 'రంగుల పడవ'లోనిది యీ రంజైన భంగిమ!

సమీక్ష

ప్రభకోసం అచ్యుతవల్లి కథ రాసిందా దాసరి ప్రభకోసమేక చిత్రం తీశాడా అన్నంతగా రాణించింది 'ఇదెక్కడి న్యాయం'లో ప్రభ!

మధ్య తరగతి కుటుంబాల వాళ్ళ అవస్థలూ పరిస్థితులూ ఎలా వుంటాయో అద్దంలో చూపించినట్టు చూపించారు "ఇదెక్కడి న్యాయం"లో దర్శకులు శ్రీ దాసరి నారాయణరావు. అవస్థలూ పరి...లూ ఎప్పుడూ ఎక్కడా వుండేవే. వాటితో బాటు రకరకాల పాత్రలూ వాటి మన స్తత్వాలూ జోడించుకు పోవడంలోనే దర్శకుడి భావనా ప్రతిభ పదిమెట్లు పైకెక్కింది యీ చిత్రంలో.

ఇందులో కథ నాయకుడు (మురళీ మోహన్) కుటుంబభారాన్ని తన రెక్కల మీద మొయ్యవలసినవాడు. కుటుంబంలో సభ్యులెక్కువ. జీతం తక్కువ. కొడుకు కష్టం మీద హాయిగా పేకాడుకుంటూ కూర్చునే తండ్రీ, కొడుకు సాధక బాధకాలతోనూ వైవాహిక జీవితపు సుఖంతోనూ సంబంధంలేని తల్లీ, అన్న సంపాదనతో నిమిత్తం లేకుండా ఆశల ...గాల్ని ఆకాశంలోకి విసిరేసి కొంపలు తాకట్లు పెట్టించి ఓ గొప్పవాణ్ణి పెళ్ళాడిన ఓ చెల్లెలూ, తొలిసారి కానుపుకు వచ్చిన మరో సోదరీ యీ కుటుంబ సభ్యులు.

ఇలాటిదే కథానాయకి (ప్రభ) కుటుంబం కూడా. హరికథలు చెప్పుకునే తండ్రి స్వర్గస్థుడు కాగా కుటుంబ భారాన్ని భుజాల మీద వేసుకుని తను కూడా హరికథలు చెప్పుకుంటూ తల్లినీ తమ్ముళ్ళనీ (యిద్దరూ) పోషిస్తూ వుంటుంది. హీరో హీరోయినుకు ఓ ఉద్యోగం యిప్పించి "నీ జీతంతో నీకుటుంబ సభ్యుల మంచి చెడ్డలను నువ్వు చూసుకో నా జీతంతో నా కుటుంబ సమస్యలు నేను చూసుకుంటాను" అని నచ్చ జెప్పి పెళ్ళి చేసుకుంటాడు. పెళ్ళయిన తర్వాత సమస్యలు మరింతగా తలెత్తుతాయి. అప్పులు పెరుగుతాయి. ఆవేశాలూ ఆలోచనలూ ఆక్రందనలూ సహజంగా ప్రవేశించేస్తాయి కథలో. తక్కిన పాత్రల మనస్తత్వాలు కథానాయకుడిమీద పనిచేసి పనిచేసి భార్యకిచ్చిన ప్రామిస్‌కు భిన్నంగా వ్యవహరించడం మొదలు పెడతాడు. అతి సహజమైన క్లాన్ఫిక్ట్స్ ఒక దాని మీద ఒకటి వచ్చి పడ...ు. భార్య తన తల్లినీ తమ్ముళ్ళనీ ఒదులుకోలేదు. భర్త భార్య సమస్యల మీద కంటె స్వకుటుంబ సమస్యలనే ప్రధానంగా భావిస్తాడు. పుట్టిన ఆడబిడ్డను తను తీసేసుకుని భార్యను గాలికి ఒదిలేసి తన కుటుంబ సభ్యులతో మరో వూరు బదిలీ చేయించుకుని వెళ్ళిపోతాడు. కాగా భర్త చేసిన "అన్యాయాని"కి గురైన ఆ భార్య తమ్ముళ్ళను ఆదుకుని (తన జీతంతో) చదివించి ప్రయోజకుల్ని చేస్తుంది. అక్కడ తండ్రి దగ్గర పెరిగిన ఆడపిల్ల పెరిగి జయసుధగా మారుతుంది. ప్రయోజకులైన యీ భార్య తమ్ముళ్ళు కూడా హైదరాబాద్‌కే చేరతారు వృత్తి ధర్మాల మీద. ఒక తమ్ముడు (నరసింహరాజు) జయసుధను ప్రేమిస్తాడు. జయసుధ తన అక్క కూతురే అని నరసింహరాజుకు తెలియదు. పదిహేడు పద్దెనిమిదేళ్ళు గడచినా కథానాయకుడి అప్పులు మాత్రం తీరవు. జయసుధ తల్లీ మేనమామలూ అందరూ కలుసుకున్న తర్వాత, జయసుధ నరసింహరాజుల పెళ్ళి పేరుతో ఒక చక్కని నాటకం ఆడి కథానాయకుడి "అన్యాయా"లకు బుద్ధి చెబుతారు. శుభంగా ముగుస్తుంది కథ.

కథ శ్రీమతి అచ్యుతవల్లిది. కథనంలో మంచి ధోరణి వుంది. కథను సహజంగా జరుగుతున్న కథగానే చూపించాయి పాత్రలు. పాత్రలకు తగ్గ నటీనటుల ఎన్నిక మరింత ప్రశంసనీయం. నటీనటుల ప్రతిభను గురించి ఎంత ప్రశంసించినా చాలదు. ముఖ్యంగా ప్రభ. ఈ పిల్ల పాలు తాగుతుందా అన్నట్టుండే యీ పిల్లలో యింత ప్రతిభ వుందా అని ఆశ్చర్యం కలుగుతుంది. ప్రభగా కాకుండా క్లాన్ఫిక్ట్స్‌లో పడిపోయిన, పరిస్థితులకు లొంగిపోయిన, ప్రిన్స్‌పుల్స్‌కూ ఆత్మీయతలకూ కట్టుబడ్డ, ధైర్యస్థైర్యాలు గల ఒక భారత నారి కనిపిస్తుంది మనకిమెలో. విడిపోయే ముందు భర్తతో వివాదపడ్డ ఘట్టం ప్రభలో దాగివున్న అనంత ప్రతిభకు ఒక నిదర్శనం. ఒకరు, యిద్దరు అని వేళ్ళమీద లెక్కించవచ్చు తెలుగు తెర తారల్లో యిటువంటి తారను కలిపి. కథకూ, దర్శకుడి ప్రయత్నానికీ వెన్నెముకగా నిలబడిందీమె నటవైభవం.

ఇచ్చిన ప్రామిస్ కాపాడుకోకపోవడం 'అన్యాయ'మే అయినా పరిస్థితుల ప్రభావంలో పరిసరాల గందరగోళంలో కొట్టుకుపోయిన క్లిష్టమైనపాత్రలో మురళీమోహన్ కూడా ప్రశంసనీయంగా రాణించాడు. కథాంతంలో యితడిలో ఏర్పడ్డ పరివర్తన నిజమైనదా పరిస్థితుల ప్రభావానికి మాత్రమే లోనై పరివర్తన నటించాడా అన్న అనుమానం ప్రేక్షకుల్లో రాకుండా దర్శకుడు జాగ్రత్త పడి వుండగలిగితే ముగింపు మరింత రాణింపుకు వచ్చి వుండేది. అలాగే రెండో తరం కథతో మొదటితరం కథలోని తప్పుల్ని కొట్టించడం అన్నది యీమధ్యనే 'ఆలూమగలూ'లో వచ్చేసింది. ఈ పంథాకు బదులు మరో పంథా అనుసరించి వుండాల్సింది దర్శకుడు. నెలకి మూడొందలో నాలుగొందలో జీతం తెచ్చుకునే కథానాయకుడు నెలకి కనీసం అయిదొందలు అద్దె యివ్వవచ్చునన్నంత చక్కటి టెర్రేస్ గల కొంపలో ఎలా వుండగలిగాడన్నదీ సింహాసనాల్లాటి ఛైర్స్ ఎలా రాగలవన్నదీ మనం అడక్కూడదు. ఎంత దాసరి నారాయణరావు అయినా కాస్తంతయినా తెలుగు తాళింపు వుండద్దా మరి!!

జయసుధ విజయలక్ష్మి మోహన్‌బాబు రావికొండలరావు నిర్మల జయమాలిని వగైరా అందరూ చక్కగా నటించారు. కొన్ని హేపీసాంగ్స్ మరీ వెర్రిగంతుల్లా వుండకుండా వుంటే బాగుండేది. పాటల్ని ప్రత్యేకంగా పేర్కొనలేం. అదోలా వున్నాయి యే "మెలడీ" లేకుండా!

మొత్తం మీద స్వర్గం నరకం తర్వాత దాసరి దర్శకత్వంలో వచ్చిన చక్కటి కుటుంబ గాథ యిది. నిర్మాత శ్రీ జగదీశ్ చంద్ర ప్రసాద్.

Printed by M. Mallikarjuna Rao at Bhanodaya Printers, No 18, 1st Cross Street, C.I.T Nagar, Madras-35.
Editor: K. Kameswara Sarma. Phone: 442036. Publisher: DOCTOR Phone: 441316.

KAGADA 15-8-77 16 R. N. No 8223/57 REGD. No. M. 7567. Rs 1


కాగడా

ఇదెక్కడిన్యాయం: అడవిలోవెన్నెల

జీవనతీరాలు: చేతకాని కావ్ కథ

ఈరంకిశర్మచిలకమ్మ చెప్పింది

ఫెళఫెళ్ళాడే పనిమనిషిపడక కథ



రామారావుతోక: అక్కినేని దుస్థితి